


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 32 | శనివారం 22 - 2 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 32 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 22 SATURDAY FEBRUARY 2025 PAGES : 8 Rs :2-00

## నెల్లూరు జిల్లాలో ఎయిర్ పోర్టు.... భూములు పరిశీలించిన టీడీపీ నేతలు



అమరావతి:ఏపీలో కొత్తగా ఏడు విమానాశ్రయాలు నిర్మిస్తున్నామని, వాటిలో నెల్లూరు జిల్లా దగదర్తి ఎయిర్ పోర్టు కూడా ఉందని సీఎం చంద్రబాబు ప్రకటించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో దగదర్తి విమానాశ్రయం భూములను టీడీపీ నేతలు పరిశీలించారు. ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీదా మస్తాన్ రావు, ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి దగదర్తి విమానాశ్రయ ప్రాంతంలో పర్యటించారు. ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులతో కలిసి భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, 2027 నాటికి దగదర్తి విమానాశ్రయం పూర్తి చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. భూములకు సంబంధించి రైతులకు పరిహారం చెల్లించే అంశంపై చర్చించామని వెల్లడించారు. 1,379 ఎకరాల్లో ఎయిర్ పోర్టు నిర్మించనున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు 669 ఎకరాల భూమి సేకరించడం జరిగిందని, మరో 710 ఎకాలు సేకరించాల్సి ఉందని వేమిరెడ్డి వివరించారు. దగదర్తి విమానాశ్రయం ద్వారా ప్యాసింజర్, సరుకు రవాణా సేవలకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో రెండు పోర్టులు ఉన్నందున ఎగుమతులు, దిగుమతులకు మరింత అనుకూలతలు ఉన్నాయని తెలిపారు. దగదర్తి ప్రాంతం పరిశ్రమల హబ్ గా అభివృద్ధి చెందుతుందని అన్నారు.

## రైతులను పరామర్శించడం ఇల్లీగల్ యాక్టివిటీనా?

### చంద్రబాబు కామెంట్లపై భగ్గు



అమరావతి: వైఎస్ఆర్ కాంగ్రెస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గుంటూరు జిల్లా పర్యటన సందర్భంగా ఆయన భద్రతలో కనిపించిన లోపాలను ఆ పార్టీ తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంది. జెడ్ ప్లస్ కేటగిరీలో ఉన్న నాయకుడికి సరైన భద్రత కల్పించడంలో విఫలమైన తీరును ఎండగడు తోంది.దీనిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు వైఎస్ఆర్సీపీ లోక్‌సభ పక్ష నేత మిథున్ రెడ్డి లేఖ రాశారు. వైఎస్ జగన్‌కు కేంద్ర బలగాలతో రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆయనకు రక్షణ కల్పించడంలో ఏపీలో అధికారంలో ఉన్న చంద్రబాబు- పవన్ కల్యాణ్ ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఫిర్యాదు చేశారు. తాజాగా ఇదే విషయంపై మాజీ ఎమ్మెల్యే, అనంతపురం జల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి ఘాటు విమర్శలు చేశా రు. నష్టాల్లో ఉన్న మిర్చి రైతులను జగన్ పరామ ర్శించడాన్ని చంద్రబాబు ఇల్లీగల్ యాక్టివిటీగా అభివర్ణించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశా రు. తమ నాయకుడికి ప్రజల్లో ఉన్న ఆదరణను ఓర్వలేక చంద్రబాబు ప్రభుత్వం కుట్రలకు దిగిం దని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మధ్యాహ్నం ఆయన అనంతపురంలో విలేకరుల సమావే శంలో మాట్లాడారు. గుంటూరు మిర్చియార్డ్లలో రైతులను పరామర్శిం చడానికి వెళ్లిన వైఎస్ జగన్‌కు భద్రత కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శిం చారు. జగన్ ప్రజల్లో తిరగకుండా ఉండటానికి భద్రత కుదించారని ఆరోపించారు.ఇల్లీగల్ యాక్టివి టీస్‌కు భద్రత కల్పించలేమంటూ చంద్రబాబు చెప్పడం దుర్మార్గమని అనంత వెంకట్రామిరెడ్డి చెప్పారు. రైతులను పరామర్శిం చడం చంద్ర బాబు దృష్టిలో ఇల్లీగల్ యాక్టివిటీ నా అంటూ నిలదీశారు. చంద్రబాబు అలా మా ట్లాడడం దుర్మార్గం కాదా? అని ప్రశ్నించారు. ఉద్దేశపూర కంగానే జగన్ భద్రతపై చంద్రబాబు ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని ధ్వజమె త్తా రు. మిర్చి రైతులను జగన్ పరామర్శిస్తే తప్పేం టి అని నిల దీశారు.తమ ప్రభుత్వ హయాంలో 24 రకాల పంటలకు మద్దతు ధర కల్పించి ందని అనంత వెంకట్రామిరెడ్డి గుర్తు చేశారు. విజయవాడలో ఓ చిన్నారి జగన్‌తో ఫొటో దిగడాన్ని సోషల్ మీడియాలో టీడీపీ సైకోలు దుష్ప్రచారం చేస్తో న్నారంటూ మండిపడ్డారు. చిన్నారిపై ట్రోలింగ్ జరుగుతుంటే చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఎందుకుఖండించరని ప్రశ్నించారు.

## అతడి కథ ఒక స్ఫూర్తిదాయక జీవిత పాఠం: సీఎం చంద్రబాబు

**శ్రీకాకుళం నుంచి హైదరాబాద్ వలసవెళ్లిన వ్యక్తి**
**వెదురుబుట్టలు, విసనకర్రలు తయారు చేసి అమ్ముతూ ఉపాధి**
**హ్యూమన్స్ ఆఫ్ హైదరాబాద్ పోస్టును షేర్ చేసిన చంద్రబాబు**



అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియాలో ఆసక్తికర పోస్టును పంచుకున్నారు. ఓ వ్యక్తి శ్రీకాకుళం జిల్లా నుంచి ఎన్నో ఏళ్ల కిందట హైదరాబాద్ కు వలసవెళ్లి అక్కడే వెదురు బుట్టలు, విసనకర్రలు, కొబ్బరి ఆకులతో పలు ఉత్పత్తులు తయారు చేస్తూ జీవిస్తున్న వైనాన్ని హ్యూమన్స్ ఆఫ్ హైదరాబాద్ అనే సోషల్ మీడియా హ్యాండిల్ పోస్టు చేసింది. ఈ పోస్టును షేర్ చేసిన ఏపీ సీఎం చంద్రబాబు... ఇది ఒక స్ఫూర్తిదాయక జీవితపాఠం అని కొనియాడారు. అతడి కథను పరిశీలిస్తే కష్టించి పనిచేసే స్వభావం, ఏపీ వాణిజ్య స్ఫూర్తిని ప్రతిబింబిస్తోందని తెలిపారు. కానీ, అతడు సొంతగడ్డను వదిలి అవకాశాలను వెతుక్కుంటూ వేరే ప్రాంతానికి వెళ్లడం తనను విచారానికి గురిచేసిందని చంద్రబాబు పేర్కొన్నారు. ఏదేమైనా ఆ వ్యక్తి పనితనం, ఆశావహ దృక్పథం బాగా నచ్చాయని... తన కలలను, కళను కలగలిపి వస్తువులుగా మలిచి జీవనం సాగిస్తుండడాన్ని ప్రగాఢంగా అభిమానిస్తున్నానని వివరించారు. "ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని పునర్ నిర్మించడానికి, అవకాశాలను సృష్టించడానికి కృషి చేస్తోంది. ఆ వ్యక్తిలా నైపుణ్యం ఉన్న వారు స్వస్థలంలోనే ఉంటే ఎదిగేందుకు తోడ్పాటు అందిస్తాం" అని చంద్రబాబు ట్వీట్ చేశారు.

## ప్రభుత్వం ఏర్పడి ఒక్కరోజు కూడా కాలేదు: అతిషికి ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా కౌంటర్



న్యూఢిల్లీ : మా ప్రభుత్వం ఏర్పడి ఒక్కరోజు కూడా గడవలేదని, కానీ అప్పుడే విమర్శలు చేస్తున్నారని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా మండిపడ్డారు. కాంగ్రెస్ 15 ఏళ్లు, ఆమ్ ఆద్మీ పార్టీ 13 ఏళ్లు ఢిల్లీని పాలించాయని, ఇన్నేళ్లు ఏం చేశారో చూసుకోవాలని హితవు పలికారు. కానీ తాము పీఠం ఎక్కి ఒకరోజు కూడా కాలేదు, తమపై విమర్శలు చేయడమేమిటని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మొదటి రోజే తాము కేబినెట్ సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఆయుష్మాన్ భారత్ యోజనను అందుబాటులోకి తీసుకువచ్చామని వెల్లడించారు. దీంతో ప్రజలకు రూ.10 లక్షల మేరకు వైద్య సహాయం అందుతుందని తెలిపారు. ప్రజలకు రూ.10 లక్షల విలువ చేసే వైద్య సహాయాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ అమలు చేయలేదని విమర్శించారు.పదమూడేళ్లు ఏమీ చేయని వారికి తమ ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు లేదన్నారు. నరేంద్ర మోదీ నేతృత్వంలో ఢిల్లీ తన హక్కులన్నింటినీ పొందుతుందని అన్నారు. ముందు మీరు మీ పార్టీ గురించి చూసుకోవాలని హితవు పలికారు. ఆమ్ ఆద్మీ పార్టీని ఎంతోమంది వీడాలనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. కాగ్ నివేదికను అసెంబ్లీలో పెడితే అన్ని విషయాలు తెలుస్తాయని ముఖ్యమంత్రి అన్నారు.ఢిల్లీలో మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందించే పథకాన్ని మొదటి కేబినెట్ సమావేశంలో ఆమోదిస్తామని బీజేపీ హామీ ఇచ్చిందని, కానీ మొదటి రోజు దానిని ఉల్లంఘించిందని మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు అతిషి ఆరోపించారు. అతిషి విమర్శలకు ముఖ్యమంత్రి పైవిధంగా కౌంటర్ ఇచ్చారు.

## గ్రూప్-2 అభ్యర్థుల పరిస్థితిని పట్టించుకోరా?: షర్మిల



అమరావతి: గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థుల ఆందోళనలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. గ్రూప్-2 అభ్యర్థులతో చంద్రబాబు ప్రభుత్వం చర్చించాలని డిమాండ్ చేశారు. 2023 డిసెంబరు 11వ తేదీన ఇచ్చిన నోటిఫికేషన్ రోస్టర్ విధానంలో తప్పులు ఉన్నాయని గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. తప్పులను సరిదిద్దకుంటే నష్టం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వివరించారు. "న్యాయపరమైన ఇబ్బందులతో నోటిఫికేషన్ రద్దయ్యే పరిస్థితులు ఉంటాయని అంటున్నారు. రోస్టర్ విధానంలో తప్పుల తడకతో ఘూర?ండ్ తరహాలో నోటిఫికేషన్ రద్దయి ఉద్యోగాలు పోయిన పరిస్థితులు ఇక్కడ కూడా ఎదురవుతాయని అభ్యర్థులు భయపడుతున్నారు. తప్పులు సరిదిద్దాలని అభ్యర్థులు కోరుతున్నారు. మరోవైపు అడ్వొకేట్ జనరల్ సైతం తప్పులు ఉన్నాయని కోర్టులో ఒప్పుకుంటే... హడావిడిగా ఈ నెల 23న పరీక్ష నిర్వహించాల్సిన అవసరం ఏమొచ్చిందని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం. ఏపీపీఎస్సీ మొండిగా వ్యవహరించాల్సిన పరిస్థితి ఏంటి? రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపై గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులు ఆందోళనలు చేస్తుంటే వారి విజ్ఞప్తిని పట్టించుకోరా? రోస్టర్ విధానంలో తప్పులు సరిదిద్దే అంశంపై మెయిన్స్ పరీక్ష నిర్వహణపై కూటమి ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలి. ఆందోళనలో ఉన్న గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులను పిలిచి చర్చించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున సీఎం చంద్రబాబును డిమాండ్ చేస్తున్నాం" అంటూ షర్మిల ట్వీట్ చేశారు. గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులు ఆందోళన చేపడుతున్న వీడియోను కూడా పంచుకున్నారు.

## జగన్ ప్రజల్లో తిరగకుండా కుట్రలు చేస్తున్నారు: అనంత వెంకటరామిరెడ్డి



అమరావతి: వైసీపీ అధినేత జగన్ ప్రజల్లో తిరగకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని వైసీపీ మాజీ ఎమ్మెల్యే, వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఆరోపిం చారు. గుంటూరు మిర్చి యార్డు పర్యటనకు వెళ్లినప్పుడు కావాలనే జగన్ కు భద్రతను కుదించారని మండిపడ్డారు. ఇల్లీగల్ యాక్టివిటీస్ కి భద్రతను కల్పించలేమని చంద్రబాబు చెప్పారని... గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడుతున్న మిర్చి రైతులను పరామర్శించడం ఇల్లీగల్ యాక్టివిటీ ఎలా అవుతుందని ప్రశ్నించారు. జగన్ కు భద్రతను కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వెంకటరామిరెడ్డి అన్నారు. కావాలనే జగన్ భద్రతపై ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని మండిపడ్డారు. మిర్చి రైతులను జగన్ పరామర్శిస్తే తప్పేముందని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో 24 పంటలకు రాష్ట్ర ప్రభుత్వమే మద్దతు ధరలు కల్పించిందని... గిట్టుబాటు ధరలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

## జగన్ చేస్తున్న ఐప్యాక్ డ్రామాలను ప్రజలు ఛీ కొడుతున్నారు: కొల్లు రవీంద్ర



అమరావతి: వైసీపీ అధినేత జగన్ పై మంత్రి కొల్లు రవీంద్ర మరోసారి విరుచుకుపడ్డారు. పోలీసులను బెదిరించే నీచ రాజకీయాలకు జగన్ తెరలేపారని మండిపడ్డారు. దళిత యువకుడిని కిడ్నాప్ చేస్తే పోలీసులు కేసు పెట్టరా? అని ప్రశ్నించారు. ప్రజలు గుడ్డలు ఊడదీసి రోడ్డు మీద నిలబెట్టినా జగన్ లో మార్పు రాలేదని అన్నారు. ఆయన ఏం మాట్లాడు తున్నారో కూడా ఎవరికీ అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉందని అధికారులు చెప్పినా... రాజకీయ స్వార్థం కోసం గుంటూరు మిర్చి యార్డుకు జగన్ వెళ్లారని రవీంద్ర విమర్శించారు. పెయిడ్ ఆర్టిస్టులను రైతులుగా నిలబెట్టి ఐప్యాక్ డ్రామాలు చేశారని మండిపడ్డారు. జగన్ చేస్తున్న ఐప్యాక్ డ్రామాలను ప్రజలు ఛీ కొడుతున్నారని అన్నారు. మాజీ మంత్రి కొడాలి నాని చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ... అధికారం లేకపోతే ప్రజాసేవ చేయలేరా? అని ప్రశ్నించారు. తాము ప్రతిపక్షంలో ఉన్నా, అధికా రంలో ఉన్నా ప్రజలకు జవాబుదారీగానే ఉన్నామని చెప్పా రు. జగన్, వైసీపీ నేతల అరాచకాలు, విధ్వంసం, అవినీ తితో నాశనమైన కృష్ణా జిల్లా ఖ్యాతిని తిరిగి తీసుకొ చ్చేందుకు తామంతా కష్టపడుతున్నామని అన్నారు.

## టీటీడీ ఉద్యోగికి క్షమాపణలు చెప్పిన బోర్డు సభ్యుడు నరేశ్ కుమార్!

అమరావతి: ఇటీవల తిరుమలశ్రీవారిని దర్శించుకుని ఆలయం నుంచి వెలుపలికి వచ్చే సమయంలో టీటీడీ బోర్డు సభ్యుడు నరేశ్ కుమార్ ఓ ఉద్యోగిపై తీవ్ర పదజాలంతో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. నరేశ్ కుమార్ వ్యవహారశైలిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. టీటీడీ ఉద్యోగులు గత రెండ్రోజులుగా నిరసనలు తెలుపుతున్నారు. ఈ క్రమంలో, నేడు ఉద్యోగ సంఘాలతో టీటీడీ ఉన్నతాధికారులు సమావేశం అయ్యారు. టీటీడీ ఉద్యోగి బాలాజీ సింగ్ పై బోర్డు సభ్యుడు నరేశ్ కుమార్ చేసిన దూషణల పట్ల ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఉద్యోగి బాలాజీ సింగ్ కు టీటీడీ పాలకమండలి సభ్యుడు నరేశ్ కుమార్ క్షమాపణ చెప్పారు. నరేశ్ కుమార్ క్షమాపణ చెప్పడంతో ఈ వివాదం ఇంతటితో ముగిసినట్టయింది.కాగా, ఈ వ్యవహారంపై టీటీడీ ఉద్యోగి బాలాజీ సింగ్ స్పందిస్తూ... తనకు ఎదురైన అనుభవం పట్ల మూడు రోజుల పాటు ఎంతో బాధపడ్డానని వెల్లడించారు.

# ఎవరైనా ప్రభుత్వ సేవలు పొందేవారు మొబైల్ ద్వారా ఫిర్యాదులు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుంది...





రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 21: ప్రభుత్వ సేవల్లో నాణ్యత, ప్రజల సంతృప్తి స్థాయి పెరగాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రభుత్వ సేవల్లో ప్రజాభిప్రాయంపై వివిధ శాఖల జిల్లా అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సేవలన్నింటిలో బాపట్ల జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిపేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ సేవలపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. పారదర్శక పాలన అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఐ.వి.ఆర్.ఎస్, వాట్సాప్, క్యూఆర్ కోడ్ విధానంలో ఆర్ టి జి ఎస్ ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు చెప్పారు. ప్రజల సంతృప్తి స్థాయి నమోదు ఆధారంగా జిల్లాకు, అలాగే ఆయా ప్రభుత్వ శాఖలకు గ్రేడ్ లు ప్రకటిస్తుందన్నారు. క్రమశిక్షణ, వినయంతో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు ప్రభుత్వ సేవలు ప్రజలకు అందించాల్సి ఉందన్నారు. ఉద్యమ స్ఫూర్తితో గ్రేడ్ విధానానికి తగినట్టుగా పనిచేయాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించాల్సి ఉందని ఆయన పలు సూచనలు చేశారు. పింఛన్ పంపిణీ, అన్న క్యాంటీన్ లు, ఎరువులు, పురుగుమందుల విక్రయాలు, మహిళల సంరక్షణపై ప్రజాభిప్రాయ సేకరణ మొదలుకానందుని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. పోలీసుల సేవలు, రెవిన్యూ, సర్వే ల్యాండ్స్ రికార్డ్స్, వైద్య సేవలు, పురపాలక సేవలలో పన్నులు, ఇసుక విక్రయాలు, నిత్యవసర సరుకుల పంపిణీ, దీపం-2 పథకం అమలు తీరు తదితరమైన సేవలపై ప్రజాభిప్రాయ సేకరణకు ఐ వి ఆర్ ఎస్, వాట్సాప్, క్యూఆర్ కోడ్ విధానం అమలవుతుందన్నారు. ప్రభుత్వ సేవలు పొందగోరే వారు ఎవరైనా తమ మొబైల్ ఫోన్ నుంచి ఫిర్యాదులు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ సూచికలను పరిగణనలోకి తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. వైద్య సేవల్లో బాపట్ల జిల్లా 13వ ర్యాంకులో ఉండగా అన్నా క్యాంటీన్ నిర్వహణలో 13వ ర్యాంక్, దీపం-2 లో మూడో ర్యాంక్, చెత్త సంపద కేంద్రాల నిర్వహణలో ..15వ ర్యాంక్ లో ఉందన్నారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్నందున అధికారులు శ్రద్ధతో పనిచేయాలని మార్గదర్శనం చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమరుడైన వెంకటేష్‌కు ఘన నివాళి



రాయల్ జర్నలిజం(పిట్టలవానిపాలెం) పిబ్రవరి 21: రాజస్థాన్లోని ఫోఖ్రాన్ రేంజ్ లో ఫీల్డ్ ఫైరింగ్ ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో ఫైరింగ్ మిస్ అయి వెంకటేష్ మరణించడం బాధాకరమని బాపట్ల ఆర్డిఓ గ్లోరియా అన్నారు. బుధవారం వెంకటేష్ రాజస్థాన్లో మరణించగా గురువారం సాయంత్రం ఆయన మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చారు. సికింద్రాబాద్ నుండి హెడ్ క్వార్టర్స్ తెలంగాణ ఆంధ్ర సబ్ ఏరియా అధికారి జనరల్ ఆఫీసర్ కమాండింగ్ అజయ్ కుమార్ మిశ్రా ఆదేశాల మేరకు కెప్టెన్ అంకిత శర్మతో కూడిన 22 మంది మిలటరీ దళాలు వెంకటేష్ పార్దేవ దేహానికి గౌరవ వందనం సమర్పించిన అనంతరం గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి ర్యాలీగా పిట్టలవానిపాలెం గౌడ పాలెం గ్రామానికి పార్దవ దేహం తీసుకెళ్లారు. రోడ్డు మార్గాన వెంకటేష్ కు నివాళు లర్పిస్తూ నినాదాలు చేశారు. శుక్రవారం ఉదయం బాపట్ల ఆర్డిఓ గ్లోరియా పార్థివ దేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు.

# ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి అదనపు ధరలకు విక్రయాలు జరిపేపితే క్రిమినల్ కేసులు తప్పవు:జిల్లా కలెక్టర్ వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 21: రైతులకు అన్ని రకాలుగా మేలు చేయాలనే లక్ష్యంతో అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. రైతుల రిజిస్ట్రేషన్, యూరియా అమ్మకాలు, ఈ పంట, ఈ కేవైసీ మరియు లోన్ల మంజూరు పై కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో శుక్రవారం వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో మండలాల వారి వివరాలపై ఆరా తీశారు. పీఎం కిసాన్ లో ఉన్నటువంటి డేటా వెబ్ ల్యాండ్ లో వచ్చిన డేటా కచ్చితంగా ఉందా లేదా సరిచూసుకొని వాటికి ఆమోదం తెలపాలని మండల తహశీల్దార్లు ను కలెక్టర్ ఆదేశించారు. వీఆర్వో, తహశీల్దార్ లాగిన్ ను తనిఖీ చేసి వాటిని వెంటనే ఆమోదించాలని మండల రెవెన్యూ అధికారులను వీక్షణ సమావేశం ద్వారా ఆయన ఆదేశించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి అదనపు ధరలతో అక్రమ విక్రయాలు చేస్తున్న షాపు యజమానులపై అధికారులు తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆదేశించారు. బయట మార్కెట్లో వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారనే ఫిర్యాదులపై తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని ఆదేశించారు. 40 కేజీల యూరియా బస్తా ధర రూ.256.50 లను ప్రభుత్వం నిర్ణయిం చిందన్నారు. ఆ ధరకు మించి విక్రయాలు చేస్తే సదరు వ్యాపారులపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. అన్ని మండలాలలో యుద్ధ ప్రాతిపదికన తనిఖీలు చేసి నివేదిక తయారు చేయాలని రెవెన్యూ డివిజన్ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ పంట రిజిస్ట్రేషన్ విషయంపై ఆరా తీశారు. తక్కువ రిజిస్ట్రేషన్ చేయబడిన సంబంధిత మండల అగ్రికల్చర్ అధికారులతో వీక్షణ సమావేశం ద్వారా కారణములను ఆయన అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సిసిఆర్సి కార్డుల మంజూరులో ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని, లేనిపక్షంలో వారిపై చర్యలు తీసుకోబడతాయని ఆయన ఆదేశించారు. రైతులకు రుణాల మంజూరు విషయంలో ఎంపీఓ లను శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. రైతులను గ్రూపులుగా ఏర్పాటు చేసి సమావేశాలు నిర్వహించా లన్నారు. తీసుకున్న లోన్లను తిరిగి చెల్లించే విధంగా, రుణాల వలన కలిగే ప్రయోజ నాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులకు లోన్లు మంజూరు విషయంలో బ్యాంకర్లకు భరోసా కల్పించాలని మండల వ్యవసాయ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా వ్యవసాయ అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

# ఐక్యరాజ్యసమితి ఫిబ్రవరి 21వ తేదీని ప్రపంచ మాతృభాషా దినోత్సవం గా ప్రకటించింది



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 21: ఐక్యరాజ్యసమితి 1999 నవంబర్ 17న తన 30వ జనరల్ అసెంబ్లీ సమావేశంలో ఫిబ్రవరి 21వ తేదీని ప్రపంచ మాతృభాషా దినోత్సవం గా ప్రకటించిందని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ అన్నారు. పట్టణం లోని జమేదారు పేటలో సాహితీ భారతి ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సభకు ఆయన అధ్యక్షత వహించినారు. ప్రజా కవి డాక్టర్ ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ చైనా జపాన్ జర్మనీ తదితర దేశాలలో తమ మాతృభాష లోనే విద్యా బోధన జరుగుతుందన్నారు. అయినను ఆయా దేశాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయి అని అన్నారు.సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ జనాభాలో 30 శాతం మంది తమ మాతృభాషలో చదవకుండా తల్లి భాషకు దూరమైతే ఆ భాష కాలక్రమంలో మృత భాషగా మారుతుందని యునెస్కో ప్రకటించిందని అన్నారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ ఒకప్పుడు పాకిస్తాన్( పశ్చిమ పాకిస్తాన్) బాంగ్లాదేశ్ (తూర్పు పాకిస్తాన్) రెండూ ఒకే దేశంగా ఉండేవని అన్నారు. అప్పుడు పాకిస్తాన్ ఉర్దూ భాషను జాతీయ భాషగా ప్రకటించింది అని అన్నారు .దీనికి వ్యతిరేకంగా బాంగ్లాదేశ్ (తూర్పు పాకిస్తాన్) లోని ప్రజలు 1952 ఫిబ్రవరి 21న ఢాకా లో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేశారన్నారు. ఈ ఉద్యమాన్ని అణచటానికి పాకిస్తాన్ కాల్పులు జరిపిందన్నారు .ఈ కాల్పులలో సలాం ,బర్కత్ ,రఫీక్ ,జబ్బార్, షఫీ అనేవారు మరణించారన్నారు. దీనికి ప్రతీకగా యునెస్కో ఫిబ్రవరి 21వ తేదీని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా ప్రకటించిందని వివరించారు. సాహితీ భారతి సభ్యులు డి శ్యామ్యూల్ మాట్లాడుతూ మాతృభాష అమ్మ పాలంత మధురమైనది పవిత్రమైనది అని రవీంద్రనాథ్ ఠాకూర్ ప్రకటించారని తెలియజేశారు. ఈ సభలో ఏం జాకబ్ కస్తూరి శ్రీనివాసరావు బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి పరిరక్షణ మాతృభాషతోనే సాధ్యపడుతుంది... తాహసిల్దార్ సలీమా



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 21: మానవుల అస్తిత్వం, మనుగడ మాతృభాష పైనే ఆధారపడి ఉంటాయి అని బాపట్ల తాహసిల్దార్ సలీమా అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా తాహసిల్దార్ కార్యాలయం వద్ద తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంస్కృతి పరిరక్షణ మాతృభాషతోనే సాధ్యపడు తుంది అని భావ వ్యక్తీకరణకు,భావ గ్రహణకు మాతృభాష కీలకమైనది అని అన్నారు. అనంతరం ఫోరమ్ ఫర్ బెటర్ కార్యదర్శి పి సి సాయిబాబు మాట్లాడుతూ సాంస్కృతిక వారసత్వం మాతృభాషతో నే సిద్ధిస్తుంది అన్నారు. కనుక మాతృభాష పరిరక్షణ కు ప్రతి ఒక్కరు పాటుపడాలి అని కోరారు. తెలుగు లిపికి,తెలుగు పద్యానికి తెలుగు తల్లికి బాపట్ల పుట్టినిల్లు. భాషా ప్రయుక్త రాష్ట్ర వాదన ఇక్కడే పుట్టింది. భాష ప్రాతిపదికగా దేశంలో ఏర్పడిన తొలి రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిపూడి సర్పంచ్ హనుమంజీ, ఆర్ ఐ ఎల్లమంద, సీతామహాలక్ష్మి, గౌరి, సాగర్ సిబ్బంది, ఎం ఎస్ రెడ్డి డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# పైలెట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన భూముల రీసర్వే వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 21: పైలెట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన భూముల రీసర్వే వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. శుక్రవారం చిన్నగంజాం మండలం మోటుపల్లి గ్రామంలో జరుగు తున్న భూముల రీ సర్వే పనులను జిల్లా కలెక్టర్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు క్రింద సర్వే చేపట్టిన గ్రామాల్లో సర్వే పనులు రైతుల సహకారంతో పూర్తి చేయాలని ఆయన చెప్పారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేయబడిన గ్రామాల్లో సర్వే బృందాలు ఏర్పాటు చేసుకొని సర్వే పనులు చేపట్టాలని ఆయన సూచించారు. చిన్నగంజాం మండలం మోటుపల్లి గ్రామంలో 3వేల960 ఎకరాల భూములు ఉన్నాయని వీటన్నిటినీ రీ సర్వే చేపట్టడం జరుగు తుందన్నారు. మోటుపల్లి గ్రామానికి చెందిన పల్లపోలు శ్రీనివాసరావు అనే రైతు భూమిలో చేపట్టిన రీసర్వే పనులను పరిశీలించారు. రీసర్వే పనులు ఎలా జరుగుతున్నాయనే విషయాల గురించి స్థానిక రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం మోటుపల్లి గ్రామంలోని ప్రసిద్ధ చారితాత్మక వీరభద్ర స్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. చినగంజాం గ్రామంలోని సాల్ట్ భూములను కలెక్టర్ పరిశీలించారు. చిన్నగంజాం లో సాల్ట్ భూముల్లో పనిచేసే రైతు కూలీలతో ఉప్పు తయారీ గురించి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చినగంజాం ఉప్పు భూముల్లో కూలీ పనిచేసే మహిళ వెల్ల రాణి తాను కూలి పని చేసుకుంటూ గృహాన్ని నిర్మించుకున్నానని ఇంటి కోసం అప్పు తెచ్చినదానికి 3 రూపాయల వంతున వడ్డీ కడుతున్నానని తనకు



సహాయం చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వం నుండి శ్రీనిధి లేదా ముద్రలోన్ ఇస్తామని కలెక్టర్ తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ చిన్నగంజాం లోని రామకోటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వేశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాదరావు, చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్, చిన్నగంజాం తహసిల్దార్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# పోలింగ్ కేంద్రాలుగా నిర్దేశించిన విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలకు ఫిబ్రవరి 26,27 న సెలవు

అమలాపురం (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 21 : ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన భవనాల్లో పనిచేస్తున్న అన్ని విద్యాసంస్థలు , ప్రభుత్వ కార్యాలయాలకు పోలింగ్ ముందు రోజు ( ఫిబ్రవరి 26), పోలింగ్ రోజు (ఫిబ్రవరి 27 )న సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు.. పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలుగా నిర్దేశించిన పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో పోలింగ్ సజావుగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులలో కలెక్టర్ ఆదేశించారు.

# జిల్లా గ్రంథాలయంలో ఘనంగా మాతృభాషా దినోత్సవం

కాకినాడ (రాయల్ జర్నలిజం ఫిబ్రవరి 21 : మాతృభాష ప్రేమికుల దినోత్సవం ఈ ఒక్క రోజే కాకుండా నిత్యం ఉత్సాహంగా, తెలుగు వెలుగుల ఉత్సాహంగా జరగాలి. "మేము సైతం మన భాష వికాసం కోసం" అంటూ బాధ్యతగా అందరూ కలిసి ముందడుగు వేస్తేనే అమృత భాష అపూర్వ శ్వాసగా జాతి సంస్కార ఉనికిని చాటుతుంది అంటూ ప్రముఖ సాహిత్యవేత్త, ప్రవక్త, సహృదయ అధ్యక్షులు డాక్టర్ వేదుల శ్రీరామ శర్మ (శిరీష) అభిలాషించారు.కాకినాడ జిల్లా గ్రంథాలయంలో ఘనంగా జరిగిన మాతృభాషా దినోత్సవ సాహితీ సమావేశంకి డాక్టర్ శిరీష అధ్యక్షత వహించారు. గ్రంథాలయ సంస్థ, సహృదయ సాహితీ ఉమ్మడి జిల్లా సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు గ్రంథాలయ నిర్వహకులు శ్రీ కె. కిషోర్ స్వాగతంతో పలికారు.ఈ సభలో ముఖ్య గౌరవ అతిథులు, కవులు, సాహితీ భాషా వేత్తలు, దాదాపు అర్ధశాతం



మంది పాల్గొని సరస్వతీ మాతకు, తెలుగు తల్లికి పుష్పాంజలి ఘటించారు.ముఖ్య వక్తలుగా పాల్గొన్న శతావధాని పోచిన పెద్ది సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, "బాషావృక్షం పచ్చని కొమ్మలు పదాల ఫలాన్ని భావన వసంతం చేయడం అందరి కర్తవ్యం" అని పేర్కొన్నారు. అందులకు, నిత్య కృషివలులైన డాక్టర్ శిరీష అభినందనీయులు అని, పూర్ణరచ చదువు విరాజిల్లుతూ, పాలన రక్షణతో మన భాషా వికాసంకై చిత్తశుద్ధితో ప్రయత్నించాలని ఆకాంక్షించారు.సీనియర్ శస్త్ర చికిత్స నిపుణులు, భాషా పోషకులు డాక్టర్ సత్తి వెంకట్ రెడ్డి, విలియమ్స్ విద్యాసంస్థల శ్రీనివాస్, సమాచార సాంస్కృతిక శాఖ ధర్మరాజు, సీనియర్ సాహిత్యవేత్త గరికపాటి మాస్టారు, రిటైర్డ్ ప్రిన్సిపల్ శ్రీ వి.ఎస్.ఆర్. సోమరాజులు, రచయితలు, గాయకులు శ్రీమతి అద్దెపల్లి జ్యోతి, గునుపూడి సావిత్రి, భాషావేత్త, పండితులు మద్దాలి సత్యనారాయణమూర్తి, పోతూరి సీతారామరాజు, గుంటూరు రవిచంద్ర, కె. ఇందిరా, గంగ రామకృష్ణ, నిర్మల, అరుణ, వెంకటరమణ, రంగారావు తదితరులు కవి సమ్మేళనంలో పాల్గొన్నారు.సంస్థ పక్షంగా సభకు ప్రారంభ గీతంగా శ్రీ గరికపాటి రచించిన గేయాన్ని, విఖ్యాత గాయకుడు శ్రీ మెదిశెట్టి శ్రీరాములు రసరంజికంగా వినిపించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలు ఎన్డీఏ కూటమి పాలనకు రెఫరెండం

## ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరంను గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టండి

## ఎస్సీ,ఎస్టీ పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో మంత్రి సుభాష్,ఎంపీ హరీష్ మాథూర్



రామచంద్రపురం, (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 21 : పట్టభద్రులారా.. అభివృద్ధికి ఓటెయ్యండి...కూటమి అభ్యర్థికి సహకరించండి..ఎన్డీఏ కూటమి ఎనిమిది మాసాల పాలన మా ప్రభుత్వానికి రెఫరండంగా భావిస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురంలోని లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో నియోజవర్గ స్థాయి ఎస్సీ,ఎస్టీ పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణల,కూటమి ముఖ్య నేతలతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా హాజరైన పట్టబద్రులును ఉద్దేశించి మంత్రి సుభాష్ మాట్లాడుతూ గడచిన సార్వత్రిక ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక ఓటర్లు కూటమి ప్రభుత్వానికి కొండంత బాసటగా నిలిచారన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి రాజశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి సహకరించాలని కోరారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనకు,ఎనిమినెలల కూటమి పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని భేరీజు వేసుకొని పట్టబదులు ఓటెయ్యా లన్నారు. అపార అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషితో రాష్ట్రానికి రూ. 6.80 లక్షల కోట్లు పెట్టుబ డులు రూపంలో రానున్నాయని, తద్వారా 4.30 లక్షల ఉద్యోగ అవకాశాలు రానున్న యన్నారు. జగన్ పాలనలో ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని, సుమారు 40 పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయి అని విమర్శించారు. జగన్ కు లండన్ మందులు వికటించి ఉండవచ్చని,అందుకే పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని,ఆయనకు మంచి వైద్యం అందించాలని సూచించారు.అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం తగినన్ని నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా విశాఖ ఉక్కుకు వేలకోట్లు కేటాయిస్తూ విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటుపరం కాకుండా కాపాడారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉద్యోగులకు జీతాలు,పింఛన్లు సకాలంలో ఇస్తున్నారన్నారు.ఎన్డీఏ కూటమి పాలన ఎప్పుడు ప్రజల పక్షాన ఉంటుందని స్పష్టం చేశారు. గత వైసీపీ పాలనలో ఎస్సీ,ఎస్టీల సంక్షేమం, సబ్ ప్లాన్ నిధులు సైతం దారి మళ్లించారని విమర్శించారు.ఎన్నికల హామీలైన సూపర్ సిక్స్ పథకాలు సత్వరం అమలు చేసేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.పార్టీలో సీనియర్ నాయకుడు, నిబద్ధతకు మారుపేరుగా ఉన్న కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరంకు మొదటి ప్రాధాన్యత ఓటు(1) వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖరం మాట్లాడుతూ విజ్ఞులైన పట్టభద్రులంతా తనను బలపరచాలని,మంత్రి సుభాష్,ఎంపీ హరీష్ మాధుర్ లను గెలిపించిన రీతిలో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మిక, పెన్షనర్ల తదితర సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం పాటుపడే కూటమి ప్రభుత్వాన్ని సమర్థిస్తూ ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరంను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో దళిత సంఘాల నాయకులు రవ్వ నాగభూషణం, కాటే సుబ్రమణ్యం,సిరా సురేష్, దూడల శంకర్నారాయణ, ఆకుమర్తి చిన్న తదితరులు మాట్లాడితూ ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి సంబంధించిన పథకాలన్నీ గత జగన్ ప్రభుత్వం రద్దు చేయగా, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆ పథకాలన్నీ పునరుద్ధరించి అమలు చేస్తూ దళితుల పక్షాన నిలిచిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఎన్నికల పరిశీలకులు కాకినాడ రామారావు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం,పెద్ద ఎత్తున పట్టబద్రులు పాల్గొన్నారు.తొలుత డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్,బాబూ జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా నిలవాలి

ప్రత్తిపాడు (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 21 : శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు ప్రతిపాడు నియోజకవర్గ పరిశీలకులు మెట్ల రమణబాబు, నియోజవర్గ ప్రత్యేక పరిశీలకులు గంటా నూకరాజుల ఆధ్వర్యంలో ప్రతిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో స్థానిక ఎన్డీఏ శ్రేణులు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి తరఫున పోటీ చేయుచున్న పేరాబత్తుల రాజశేఖర%శీ% కి మద్దతుగా నిలవాలని శ్రీ భారతి విద్యాని కేతన్ ఉపాధ్యాయులను కోరారు. శ్రీ భారతి విద్యానికేతన్ లో ఉపాధ్యాయులు వారి అనుబ ంధ వర్గాల వారి ఓట్లను పేరాబత్తుల రాజశేఖరం కి మద్దతుగా మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరారు. అనంతరం గ్రామంలో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్ల ను కలిసి కరపత్రాలు పంచుతూ ఓట్లను అభ్యర్థించారు.. ఈ సందర్భంగా మెట్ల రమణబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారములోకి వచ్చాక రాష్ట్రం అభివృద్ధి పథంలో



పయనిస్తుందన్నారు.. గత ప్రభుత్వంలో అనేక రంగాల్లో వెనుకబడిన ఈ రాష్ట్రాన్ని ఎన్నో వ్యయ ప్రయాసలు పడి చంద్రబాబునాయుడు ఇప్పుడే గాడిన పెడుతున్నారని అన్నారు. రాష్ట్రం లక్షల కోట్ల అప్పులతో మోయలేని భారాన్ని మోస్తుందని, భావితరాల భవిష్యత్తుకు విఘాతం కలిగించే విధంగా గత ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.. భావితరాల భవిష్యత్తు కోసం నిరంతరం కోసం శ్రమించే చంద్రబాబు రాష్ట్రానికి ఒకపక్క పెట్టుబడులు తెస్తూనే, మరోపక్క కేంద్రం నుండి నిధులు రాబడుతూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు.. కావున గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లందరూ చంద్రబాబు నాయుడు నిలబెట్టిన ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరారు.. ప్రత్యేక పరిశీలకులు గంటా నూకరాజు మాట్లాడుతూ విద్యావేత్తలైన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ లు అందరూ రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కొమ్ముల కన్నబాబు, మంతిన వెంకటరమణ, గొంతెన సురేష్, పల్లా గోపి, దాకారపు కృష్ణ, జువ్విన తిరుపతిరావు, రామిశెట్టి మురళి, రామిశెట్టి సీతారాం. సుంకర సోమరాజు. సుంకర భవాని. సుంకర వీరబాబు. గంగాధర్ రామారావు, గోరగడ్ల సూరిబాబు, సుంకర చిట్టిబాబు, ముద్దా బుల్లబ్బాయి.. ఎంపీటీసీ రాజబాబు, డాక్టర్ నాగేశ్వరరావు, చెవల కామేశ్వరరావు , నాని తదితరులు పాల్గొన్నారు.

# నూతన పింఛన్ వివరాలు పరిశీలన కార్యక్రమం



రాయల్ జర్నలిజం (కుప్పం ) ఫిబ్రవరి 21 : చిత్తూరు జిల్లా కుప్పం మండలం చెక్కు నత్తం పంచాయితీ సచివాలయంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి



మణి, ప్రత్యేక అధికారి లావణ్య ఆధ్వర్యంలో నూతన పింఛన్ అర్జీలను స్వీకరించారు. వారు మాట్లాడుతూ అర్హులందరికీ పెన్షన్ వచ్చే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెక్కు నత్త%శీ% మణి, టిడిపి నాయకులు మునిరత్నం, కనకరాజు, బీరప్ప, తిమ్మప్ప, రాము, బాలు, పంచాయతీ కార్యదర్శి మురళి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులంతా పేరాబత్తులకు పట్టం కడదాం

## శాసనసభ్యులు వనమాడి కొండబాబు



కాకినాడ (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 21 : అభివృద్ధి ఆకాంక్షలకు, సంక్షేమ సౌఖ్యాలకు పట్టభద్రులంతా అండగా నిలవాల్సిన తరుణం అసన్నమైందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మద్దతుగా శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల ప్రచారం నిర్వహించి పట్టభద్రుల ఓటును అభ్యర్థించారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ విజ్ఞతతో పట్టభద్రులైన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, మంచి ప్రభుత్వంగా పేరు గాంచిన కూటమి ప్రభుత్వానికి పట్టభద్రులు అండగా నిలిచి మరింత మంచి చేసే అవకాశం కలగాలంటే ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకు మొదట ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెడ్ క్రాస్ చైర్మన్ వై డి రామారావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దుర్గారాజ్, డాక్టర్ ప్రసాద్, అప్పలరాజు, కె. శివకుమార్, దుర్గా కిరణ్మయి, కే. కామేశ్వరరావు, దుర్గాదేవి, మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ వివాహ రిజిస్టార్‌గా ఫ్రాన్సిస్



ఆత్రేయపురం (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 21 : రాష్ట్ర సమాచార పౌర సంబంధ శాఖలో వివిధ హొదాలలో విశిష్ట సేవలు అందించి జాయింట్ డైరెక్టర్ గా పదవి విరమణ చేసిన పాస్టర్ ఫ్రాన్సిస్ కు క్రైస్తవ వివాహ రిజిస్టర్ గా లైసెన్సు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి కాటి హర్షవర్ధన్ శుక్రవారం నాడు జీవో ఎంఎస్ 22 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు ప్రకారం భారతీయ క్రైస్తవ వివాహ చట్టం 1872 ప్రకారం పది సంవత్సరాలు పాటు క్రైస్తవ వివాహాలు జరిపేందుకు లైసెన్సు మంజూరు చేశారు. ఆత్రేయపురం మండల కేంద్రంగా క్రైస్తవ వివాహ రిజిస్టర్ గా ఫ్రాన్సిస్కు వివాహ లైసెన్స్ మంజూరు చేయడం పట్ల పలు క్రైస్తవ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఫ్రాన్సిస్ తండ్రి ఎం వడ్డెయ్య కోస్తా ప్రాంతంలో పెంతుకోస్తు క్రైస్తవ నాయకునిగా విశిష్ట సేవలు అందించి పలు సంఘాలను ఏర్పరిచారు. వారి కుమారునిగా గత ఐదు సంవత్సరాలుగా ఆత్రేయపురంలోని అపోస్టలిక్ పెంతుకోస్తు క్రైస్ట్ టెంపుల్ ఆధ్వర్యంలో సంఘ కార్యక్రమాలను ఫ్రాన్సిస్ నిర్వహిస్తున్నారు

# ఏపీలో స్కూల్ విద్యార్థులకు శుభవార్త.. ఉచితంగా కిట్‌లు, అలాగే ఆ డబ్బులు ఇస్తారు

అమరావతి :ఏపీలో స్కూల్ విద్యార్థులు, టీచర్లకు సంబంధించి మంత్రి నారా లోకేష్ కీలక ఆదేశాలు జారీ చేశారు. టీచర్లకు ఉన్న 45 యాప్‌లను ఒకే యాప్‌గా తీసుకురావాలని సూచించారు. జీవో-117 ఉపసంహరణ తర్వాత టీచర్ల కేటాయింపు అంశాన్ని ప్రస్తావించారు. 'వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు అందేలా చర్యలు తీసుకోవాలి' అని మంత్రి నారా లోకేష్ సూచించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు సంబంబంధించి మంత్రి నారా లోకేష్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల టీచర్లకు ఇప్పుడున్న 45 యాప్‌ల స్థానంలో ఒకే యాప్ తీసుకురావాలని ఆదేశించారు. మంత్రి లోకేష్ ఉండవల్లిలోని నివాసంలో పాఠశాల విద్య, సమగ్ర శిక్షా అభియాన్‌పై సమీక్ష చేశారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు విద్యార్థులకు అందజేయాలని సూచించారు. 'జీవో-117 ఉపసంహరణ తర్వాత ఆదర్శ ప్రాథమిక పాఠశాలలను గరిష్ఠ స్థాయిలో ఏర్పాటు చేసి, తరగతికి ఒక టీచర్‌ను కేటాయించాలి. క్రమంగా ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య తగ్గేవిధంగా చర్యలు తీసుకోవాలి'అని మంత్రి లోకేష్ ఆదేశించారు.'ఉపాధ్యాయులు బోధన, హాజరు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై ఎక్కువ సమయం కేటాయించేలా చర్యలు తీసుకోవాలి' అని మంత్రి లోకేష్ ఆదేశించారు. ఎస్టేట్ మేనేజర్ల లాంటి వ్యవస్థను పెద్ద పాఠశాలల్లో తీసుకురావాలని సూచించారు. అంతేకాదు సీఆర్పీలను క్లస్టర్ స్థాయిలో వినియోగించుకోవాలి అన్నారు. 'పాఠశాల విద్యాశాఖకు సంబంధించి అన్ని అంశాలూ ఏకీకృతం చేసి ఒకే డ్యాష్‌బోర్డును రూపొందించాలని.. మంత్రి నుంచి క్షేత్రస్థాయి వరకు లాగిన్‌లు రూపొందించి, ఒకే సమాచారాన్ని పదేపదే సేకరించే పద్ధతికి స్వస్తి పలకాలి' అని కూడా సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు మంత్రి నారా లోకేష్. కంప్యూటర్ ల్యాబ్, స్టెమ్ ల్యాబ్‌లు, గ్రంథాలయాలు అందుబాటులోకి తీసుకురావాలిని సూచనలు చేశారు. స్కూళ్లలో పూర్వ విద్యార్థి సంఘాలు, ప్రభుత్వ బడుల అభివృద్ధిని ఆకాంక్షించే వారిని స్కూల్ మెంటార్లుగా వినియోగిం చుకునే వ్యవస్థను రూపొందించాలని ఆదేశించారు మంత్రి లోకేష్. ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ బ్లూప్రింట్‌లో భాగంగా ఈ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. దాతలకు స్కూళ్ల సమాచారం.. మౌలిక వసతుల అవసరాలను తెలియజేయాలి అన్నారు.

## అదృష్టం అంటే ఈ మహిళదే.. బంగారం పోయిందనుకుంటే, ఇలా జరిగిందేంటి!




అమరావతి : ఓ మహిళ బంగారం ఉన్న బ్యాగ్ మర్చిపో యారు.. ఇక దొరకడం కష్టం అనుకున్నారు.. ఎందుకైనా మంచిదని పోలీసుల్ని ఆశ్రయించారు.. వారు వెంటనే రంగంలోకి దిగడంతో కొన్ని గంటల వ్యవధిలోనే ఆమె బ్యాగ్ దొరికింది. పోలీసులు సీసీ కెమెరాల ద్వారా బ్యాగ్ మర్చిపోయిన ఆటో నంబర్‌ను గుర్తించి.. ఆటో డ్రైవర్‌ను పిలిపించి , ఐదు తులాల బంగారు వస్తువులు, పదివేల రూపాయలు నగదు, ఒక సెల్ ఫోను కలిగి ఉన్న బ్యాగును తిరిగి అప్పగించారు. అదృష్టం అంటే ఈ మహిళదే.. బంగారం పోయిందనుకుని టెన్షన్ పడుతేంటి.. వెతుక్కుంటూ వచ్చినట్లుగా మళ్లీ దొరికింది. విజయవాడలో జరిగిన ఈ ఘటన చర్చనీయాంశం అయ్యింది. విజయవాడలో పోలీసులు బంగారం, నగదు ఉన్న బ్యాగ్‌ను సీసీ కెమెరాల సాయంతో గుర్తించి.. బాధితురాలకి అందజేశా రు. కేవలం ఆరు గంటల్లో బంగారాన్ని గుర్తించి ఇచ్చారు. పోయిందిలే అనుకున్న బంగారం తిరిగి దొరకడంతో సంతోషం వ్యక్తం చేశారు.విజయవాడ చిట్టినగర్ టన్నెల్ సమీపంలో పిల్లా పార్వతి నివాసం ఉంటున్నారు. ఆమె ఐదు రోజుల క్రితం విజయనగరంలోని బంధువుల ఇంటికి వెళ్లారు. అక్కడి నుంచి రైల్లో బయల్దేరి విజయవాడ గురువారం స్టేషన్‌లో రైలు దిగారు.. అక్కడి నుంచి వెస్టు బుకింగ్ దగ్గర ఆటోని ఆఫి ఎక్కారు. మహిళ చిట్టినగర్ సెంటర్‌లో ఓ బ్యాగ్‌ను మర్చిపోయారు. ఆమె ఇంటికి చేరుకుని చెక్ చేయగా బ్యాగ్ కనిపించలేదు.. అప్పుడు బ్యాగ్ ఆటోలో పెట్టిన విషయం గుర్తుకొచ్చింది. ఆ బ్యాగ్ దొరకడం కష్టమోనని కంగారుప డ్డారు.వెంటనే వెళ్లి టూటౌన్ పోలీసుల్ని ఆశ్రయించారు.. తన బ్యాగ్ మిస్సైందని ఫిర్యాదు చేశారు. వెంటనే స్థానిక సీఐ స్పందించి సీసీ కెమెరాలను పరిశీలించి ఆటో నంబరును గుర్తించారు. ఆ నంబర్ ఆధారంగా వాహనం కండ్రిక వెళ్లినట్లు గుర్తించారు. వెంటనే అక్కడికి పోలీసులు వెళ్లి ఆటోను ఆపి లోపల ఉన్న బ్యాగ్‌ను తీసుకొచ్చారు.. తిరిగి పార్వతికి అప్పగించారు. వెంటనే స్పందించి బంగారం బ్యాగ్‌ను తీసుకొచ్చి ఇచ్చిన పోలీసులకు పార్వతి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

క్రెడిట్ కార్డు లిమిట్ పేరుతో మోసం

విజయవాడ భవానీపురంలో క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామని మోసం చేశారు. ఓ యువకుడు హోల్‌సేల్ మెడికల్ వ్యాపారం చేస్తున్నాడు. గత నెల 30న అతనికి ఓ వ్యక్తి ఫోన్ చేసి.. ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు అని చెప్పి నమ్మించాడు. క్రెడిట్ కార్డు లిమిట్ రూ.5 లక్షలకు పెంచుతాని చెప్పడంతో తన రెండు క్రెడిట్ కార్డుల వివరాలను పంపాడు. ఆ తర్వాత వాట్సాప్ వీడియో కాల్ చేసి.. ఓ వెబ్‌సైట్ ఓపెన్ చేయించి.. రెండు కార్డుల నుంచి డబ్బులు నొక్కేశారు. రూ.3,46,431లు విత్ డ్రా అయినట్లు మేసెజ్‌లు రావడంతో మోసపోయనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ఏపీ ప్రజలకు గుడ్‌న్యూస్?.. ఏడాదికి రూ.2.5 లక్షలు బెనిఫిట్, ఉచితంగానే!




అమరావతి : ఏపీ ప్రభుత్వం ప్రజల కోసం మరో కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో ప్రజలందరికి ఉచితంగా ఆరోగ్య బీమా పథకాన్ని అమల చేయాలని భావిస్తోంది. ఈ మేరకు రాష్ట్రాన్ని రెండు యూనిట్లుగా చేసి టెండర్లను పిలవనున్నారు. త్వరలోనే ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించి అధికారికంగా ప్రకటన చేసే అవకాశం ఉంటుంది. ఆ బీమా వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల కోసం సరికొత్త ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ప్రజలందరికి ఉచితంగా ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ఈ ఉచిత ఆరోగ్య బీమా అంశంపై ఉన్నతస్థాయిలో సమీక్ష నిర్వహించిన తర్వత అధికారికంగా నిర్ణయాన్ని తీసుకునే అవకాశం ఉందంటున్నారు. బీమాపై కసరత్తు చేస్తున్న ప్రభుత్వం.. అన్ని జిల్లాలను రెండు యూనిట్‌లుగా గుర్తించి అమలు చేయాలని భావిస్తోంది. ఉమ్మడి శ్రీకాకుళం నుంచి కృష్ణా జిల్లా వరకు ఒక యూనిట్.. గుంటూరు నుంచి రాయలసీమ జిల్లాల వరకు రెండో యూని ట్‌గా తీసుకుని టెండర్ పిలవాలని ఆలోచన చేస్తున్నారట. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం ప్రజలకు ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు కింద ప్రభుత్వం సేవలు అందిస్తోంది. ఏడాదికి రూ.25 లక్షల విలువైన చికిత్సలు ఉచితం.. అయితే బీమా విధానంలో మాత్రం వార్షిక పరిమితి, ఇతర షరతులతో సంబంధం లేకుండా అందరికి బీమాను వర్తింపజేయాలని భావిస్తున్నారు. ఈ బీమాలో ప్రతి కుటుంబానికి ఇప్పుడున్న రూ.25 లక్షల వార్షిక పరిమితి వైద్య సేవలు కొనసాగించనుంది ప్రభుత్వం. ఏడాదికి రూ.25. లక్షలు వైద్య సేవల్ని ఉచితంగా అందించేందుకు టెండర్ పిలవాలని ఆలోచన చేస్తున్నారట. అంతకుమించి అయ్యే ఖర్చు ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు భరించేలా ప్లాన్ (హైబ్రీడ్) చేస్తున్నారట. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ అంశంపై నిర్ణయం తీసుకుం టారని.. ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల నుంచి బీమాను అమలు చేసే అవకాశం ఉందంటున్నారు. త్వరలో జరిగే ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో బీమా అంశంపై చర్చించి.. ప్రతిపాదనల్లో కొన్ని మార్పులు చేర్పులు చేస్తారంటున్నారు. అయితే ఉద్యోగులు, పెన్షన్‌దారులు, జర్నలిస్టులు మినహా అందరికి బీమా విధానాన్ని వర్తించేలాప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ రెండు యూనిట్లకు కలిపి ఒక టెండర్ పిలుస్తారు.. ఎంపికైన బీమా కంపెనీ మూడేళ్లు సేవలు అందించాలి.. ప్రతి ఏటా పనితీరుపై సమీక్ష చేస్తారు. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు కింద రోగి చికిత్సకు ముందుగా తీసుకునే అనుమతి వచ్చేందుకు 24 గంల సమయం పడుతోంది. అయితే ఈ బీమాలో మాత్రం 6 గంటల్లోనే చికిత్స కు అనుమతి ఇస్తారు. ఒకవేళ బీమా సంస్థ చికిత్సకు ఆమోదం తెలిపేందుకు నిరాకరిస్తే అపీల్ చేసుకోవచ్చు.బీమా విధానంలో ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు అనుబంధ ఆసుపత్రులు కొనసాగించడంతో పాటుగా వైద్య మిత్రల సేవల ను కొనసా గిస్తారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రభుత్వం ముందుగానే చెల్లింపులు చేస్తుంది. ప్రస్తుతం 3,257 రకాల చికిత్సలు అందుబాటులో ఉన్నాయి.. వీటిలో ప్రస్తుతం 30 రకాల స్పెషాల్టీలు ఉన్నాయి. ఇందులో పీఎంజేఏవై (ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన) కింద అందించే 1,949 రకాల చికిత్స లూ ఉన్నాయి. ఈ బీమాకు సంబంధించి ప్రతి కుటుంబం తరఫున ప్రభుత్వం చెల్లించే ప్రీమియం రూ.2,500 వరకు ఉండొచ్చని భావిస్తున్నారు. బీమా ద్వారా మెరుగైన సేవల్ని అందిం చాలని భావిస్తున్నారు.. ఈ మేరకు అధ్యయనం చేస్తున్నారు. త్వరలోనే దీనిపైఅధికారికంగాప్రకటనవస్తుందని భావిస్తున్నారు.

## ఏపీలో రైతులకు పండగే.. ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేస్తుంది

అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతుల కోసం ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా టమాటా ధరల పతనంపై ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో టమాటా కొనుగోళ్లకు ఆదేశాలు జారీ చేసింది. రైతుల దగ్గర నేటి నుంచి టమాటా కొనుగోలు చేసి రైతు బజార్లలో విక్రయించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. టమాటాను రైతుల నుంచి ప్రభుత్వమే మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. అవసరమైతే పొరుగు రాష్ట్రాలకు అవసరం మేరకు ఎగుమతి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టమాటా పంటకు సరైన ధర లేక ఇబ్బందిపడుతున్న రైతులకు అండగా నిలిచింది. ఈ మేరకు రైతుల నుంచి మార్కెటింగ్ శాఖ ద్వారా టమాటా కొనుగోళ్లు ప్రారంభించాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. టమాటా ధరల పతనం కావడంతో మంత్రి మార్కెటింగ్, జిల్లాల సంయుక్త కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. నేటి నుంచి మార్కెటింగ్ శాఖ వెంటనే రైతుల నుంచి టమాటా సేకరణ ప్రారంభించాలని.. రైతు బజార్లకు వాటిని పంపిణీ చేయాలని సూచించారు. రైతుల నుంచి సేకరించిన టమాటాలను అవసరం మేరకు.. పొరుగు రాష్ట్రాలకు కూడా ఎగుమతి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచనలు చేశారు. అలాగే కేంద్రం అందించే రవాణా రాయితీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కేంద్రం పథకాలు సద్వినియోగం చేసుకోవాలని.. కేంద్రం అందించే రవాణా సబ్సిడీ సద్వినియోగం చేసుకోవాలన్నారు మంత్రి. ఆయా జిల్లాల మార్కెటింగ్ అధికారులు, జిల్లా జాయింట్ కలెక్టర్లు, రైతు బజార్ల అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగు దశ నుంచి మార్కెటింగ్ దశ వరకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుంది అన్నారు మంత్రి అచ్చెన్నాయుడు. టమాటా కొనుగోళ్లకు అధికారులు తక్షణమే చర్యలు ప్రారంభించాలని.. పరిస్థితి తనకు నేరుగా ఎప్పటికప్పుడు తెలియచేయాలి అన్నారు.రాష్ట్రంలో టమోటా ధరలు ఒక్కసారిగా పడిపోయాయి.. మరీ దారుణంగా కేజీ టమాటా ధర రూ.5లోపే పలుకుతోంది. ఈసారి టమాటా రైతులు అధికంగా పంటలు పడించడంతో పాటుగా దిగుబడీ పెరగడంతో మార్కెట్లకు పంట తరలివస్తోంది. సప్లై ఎక్కువగా ఉండడంతో డిమాండ్ తగ్గిపోయింది. ఈ కారణంగా టమాటాల రేట్లు పడిపోయాయి. ఆరుగాలం పండించిన పంట రేటు మరీ ఇంత దారుణంగా పడిపోవడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. ప్రస్తుతం పలు చోట్ల కొందరు ట్రేలతో టమాటాలను విక్రయిస్తున్నారు.. 25 నుంచి 30 కేజీల టమాటాను వంద రుపాయలకు విక్రయిస్తున్నా కొనడం లేదని చెబుతున్నారు రైతులు.కర్నూలు జిల్లా ఆస్పరి, పత్తికొండ మార్కెట్‌లో టమాటా ధర మరీ దారుణంగా కిలో రూ.4కు చేరింది. ఈ క్రమంలో పత్తికొండ మార్కెట్‌ను అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. ధరలు పడిపోయి పెట్టుబడి డబ్బులు కూడా రాకపోవడంతో టమాటాలను పారపోయడం తప్ప చేసేదేమీ లేదంటున్నారు.ప్రభుత్వమే తమను ఆదుకోవాలి అంటున్నారు. ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా రైతుల నుంచి టమాటా పంటను కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చింది.

## వైఎస్ జగన్ పర్యటన రోజే ఆ జిల్లాలో వైసీపీకి షాక్.. టీడీపీలో చేరిన ముఖ్య నేతలు

పార్వతీపురం : మన్యం జిల్లాలో వైఎస్సార్‌సీపీ అధినేత జగన్ పర్యటించారు. జగన్ జిల్లాకు వచ్చిన రోజే వైఎస్సార్‌సీపీకి ఎదురు దెబ్బ తగిలింది. జగన్ పాలకొండ పర్యటనలో ఉండగా.. పార్వతీపురంలో రాజకీయ పరిణామాలు మారిపోయాయి. స్థానిక మున్సిపాలిటీలో 23, 24, 19 వార్డులకు చెందిన ముగ్గురు వైసీపీ కౌన్సిలర్లు ఎం.రవికుమార్, ఎం.ఉమామహేశ్వరి, బోదయ్య టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ పార్వతీపురం మన్యం జిల్లాలో పర్యటించారు. అయితే అదే సమయంలో వైఎస్సార్‌సీపీకి ఎదురు దెబ్బ తగిలింది. పార్వతీపురం మున్సిపాలిటీలో వైఎస్సార్‌సీపీ నేతలు టీడీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ ఫ్లోర్‌లీడర్ మంత్రి రవికుమార్, కౌన్సిలర్లు మంత్రి ఉమామహేశ్వరి, తెలుగు బోధయ్య పార్వతీపురం ఎమ్మెల్యే బి విజయచంద్ర సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. పార్వతీపురం మున్సిపాలిటీలో వైఎస్సార్‌సీపీ ఆధిక్యాన్ని కోల్పోయింది.పార్వతీపురం మున్సిపాలిటీలో 30 వార్డులు ఉన్నాయి.. వైఎస్సార్‌సీపీ 22 స్థానాలు గెలుచుకుంది. టీడీపీ 5, స్వతంత్రులు రెండు, బీజేపీ ఒక స్థానంలో గెలిచాయి. ఇటీవల నలుగురు కౌన్సిలర్లు, తాజాగా ముగ్గురు.. మొత్తం ఏడుగురు కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. దీంతో వైఎస్సార్‌సీపీ బలం 15కు పడిపోయింది. 26వ వార్డు కౌన్సిలర్ బెలగాం కరుణ కూడా తటస్థంగా ఉన్నారు. ఆమె భర్త, పట్టణ మాజీ వైస్ ఛైర్మన్ గత ఎన్నికల్లో టీడీపీ గెలుపు కోసంప పనిచేశారు. అలాగే ఇండిపెండెంట్‌లలో ఆరో వార్డు కౌన్సిలర్ టీడీపీలో చేరారు. వీరికి తోడు ఎమ్మెల్యే బోన విజయ చంద్రకు ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా ఓటు హక్కు ఉంటుంది. దీంతో పార్వతీపురం మున్సిపాలిటీని టీడీపీ కైవసం చేసుకునే అవకాశం ఉంది.వైఎస్ జగన్ పార్వతీపురం మన్యం జిల్లాకు వచ్చిన రోజే టీడీపీలోకి వైఎస్సార్‌సీపీ నుంచి చేరికలు జరిగాయి. మాజీ ఎంపీ, ఉత్తరాంధ్రలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు పాలవలస రాజశేఖరం ఇటీవల కన్నుమూశారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండలోని రాజశేఖరం నివాసంలో వారి కుటుంబసభ్యుల్ని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం రాజశేఖరం భార్య, విజయనగరం జిల్లా రేగిడి జడ్పీటీసీ సభ్యురాలు ఇందుమతి.. కుమారుడు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్.. రాజశేఖరం కుమార్తె, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతితో వైఎస్ జగన్ మాట్లాడారు. అనంతరం పాలకొండ నగర పంచాయతీ వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లతో మాట్లాడారు. త్వరలో జరగబోయే నగర పంచాయతీ అధ్యక్ష పదవి ఎన్నికలపై దిశా నిర్దేశం చేశారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్ష వాయిదాకు హైకోర్టు నిరాకరణ.. ఫిబ్రవరి 23న పరీక్ష యథాతథం




అమరావతి : ఏపీపీఎస్సీ గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షల నిలిపివేతకు హైకోర్టు నిరాకరించింది. షెడ్యూల్ ప్రకారం ప్రధాన పరీక్ష జరగకపోతే అర్హులైన అభ్యర్థులందరి ప్రయోజనాలు ప్రమాదంలో పడతాయని, ఈ పరిస్థితుల్లో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయలేమని తేల్చి చెప్పింది. మెయిన్స్ పరీక్షకు 92,250 మంది అర్హత సాధించారని, అందులో కేవలం ఇద్దరు మాత్రమే హారిజాంటల్ రిజర్వేషన్‌పై అభ్యంతరం తెలుపుతూ పరీక్షలు నిలిపేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారని పేర్కొంది. ఒకవేళ పిటిషనర్లు ఈ వ్యాజ్యంలో విజయం సాధిస్తే, అప్పుడు మొత్తం ప్రక్రియను మొదటి నుంచి తిరిగి ప్రారంభించాల్సి వస్తుందని అభిప్రాయపడింది. అంతేకాకుండా మెయిన్స్ పరీక్షను నిలిపేస్తే అనేక మంది అభ్యర్థులకు తీరని నష్టం కలుగుతుందని, అందువల్లే ఈ పరీక్షను నిలుపుదల చేయలేమని పేర్కొంది.అయితే ఈ వ్యాజ్యాల్లో వెలువరించే తుది తీర్పునకు లోబడి నియామకాలు ఉంటాయని హైకోర్టు తేల్చి చెప్పింది. ఈ వ్యవహారంలో పూర్తి వివరాలతో 10 రోజుల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించి, తదుపరి విచారణను మార్చి 11కి వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు అన్ని అడ్డంకులు తొలగి పోయినట్లైంది. ఫిబ్రవరి 23వ తేదీన గ్రూప్ 2 మెయిన్ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ చెప్పారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా అన్ని పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లు, ఎస్పీలను ఆయన ఆదేశించారు.మొత్తం 13 ఉమ్మడి జిల్లాల్లో 175 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షలను నిర్వస్తున్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఎక్కడైనా సోషల్ మీడియాలో వదంతులు ప్రచారం చేస్తే, వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫిబ్రవరి 23వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ పేపర్ 1 రాత పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకూ పేపర్ 2 పరీక్ష ఉంటుంది. ఉదయం సెషన్‌కు అభ్యర్థులు ఉదయం.9.30 గంటలలోపు ఆయా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, 9.45 గంటలకు గేట్లను మూసివేస్తారు. అలాగే మధ్యాహ్నం సెషన్‌లో 2.30 గంటల్లోగా పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు చేరుకోవాల్సి ఉంటుంది. ఆలస్యంగా వచ్చిన ఎవ్వరినీ లోనికి అనుమతించేది లేదని అధికారులు స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ కింద నిషేధాజ్ఞలు విధిస్తున్నట్లు చెప్పారు.

# ఏపీ ప్రజలు ఎగిరి గంతేసే వార్త.. విద్యుత్ ఛార్జీల పెంపు లేదు



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఎలాంటి విద్యుత్ చార్జీల పెంపు లేదని ఈఆర్సీ ఛైర్మన్ ఠాకూర్ రామ్ సింగ్ ప్రకటించారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి ఏపీలో విద్యుత్ చార్జీల టారిఫ్‌లను వెల్లడించారు. ఏ విభాగంలో కూడా విద్యుత్ ఛార్జీలు పెంచడం లేదని స్పష్టం చేశారు. అయితే.. ఈ టారిఫ్‌ల వివరాలను మార్చి 31 లోపు విడుదల చేయాల్సి ఉన్నా.. నెల రోజుల ముందుగానే విడుదల చేస్తున్నామని చెప్పారు. విద్యుత్ విభాగాల్లో దేనిలోనూ ఈ ఏడాది విద్యుత్ చార్జీల పెంపు ఉండదని తెలిపారు. మూడు డిస్కమ్‌ల ద్వారా రాబడి అంచనా.. 44,323 కోట్లు కాగా.. వ్యయ అంచనా 57,544 కోట్లుగా ఉందని ఈఆర్సీ ఛైర్మన్ రామ్‌సింగ్ వెల్లడించారు. రాబడి వ్యయాల మధ్య అంతరం 12,632 కోట్లుగా ఉందని తెలిపారు. అంతరాన్ని భరించడానికి ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలిపిందని చెప్పారు.ఈఆర్సీ ప్రకటనతో ఏపీ ప్రజలకు కరెంటు బిల్లుల కష్టాల నుంచి భారీ ఊరట లభించినట్లు అయింది. ఇక.. విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలపై ఇూాజు=జ గత నెలలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన టారిఫ్ ప్రతిపాదనలపై ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకుంది. ఏపీఈఆర్సీ చైర్మన్ ఠాగూర్ నేతృత్వంలో ఈఆర్సీ అధికారులు విజయవాడలో రెండు రోజులు అభ్యంతరాలు స్వీకరించారు. ఆ తర్వాత.. ఏపీలోని పలు ప్రాంతాల్లో ఇదే తరహా విచారణ నిర్వహించింది. ఆయా ప్రాంతాల ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలకు అనుగుణంగా ఏపీ ఈఆర్సీ కీలక నిర్ణయం తీసుకుంది. కరెంట్ ఛార్జీల పెంపు ఉంటుందా?.. లేదా? అని అనుమానాల నేపథ్యంలో వాటికి ఫుల్‌స్టాప్ పెట్టింది ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి.

## ఇంటర్ పరీక్షలకు 1535 కేంద్రాలు.. సర్వం సిద్ధం! మార్చి 1 నుంచి పరీక్షలు..



అమరావతి : రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ రెగ్యులర్, ఓపెన్ స్కూల్ సొసైటీ ఇంటర్ పరీక్షలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే విజయానంద్ విద్యాశాఖ అధికారులతో గురువారం (ఫిబ్రవరి 20) సమీక్ష సమావేశం నిర్వహించారు. మార్చి, ఏప్రిల్ నెలల్లో పరీక్షలు ముమ్మరంగా జరుగుతాయని, ఈ నెలల్లో పరీక్షలు సజావుగా నిర్వహించేలా విస్తృత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లు, ఎస్పీలను ఆయన ఆదేశించారు. రెగ్యులర్ ఇంటర్ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1535 కేంద్రాలను ఏర్పాట్లు చేయగా.. అందులో 68 సెంటర్లను సున్నిత, 36 కేంద్రాలను అతి సున్నితమైనవిగా గుర్తించామన్నారు. గతంలో జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని ఆయా సెంటర్లలో ఎలాంటి అవాంఛిత సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని విజయానంద్ అధికారులను ఆదేశించారు.అన్ని పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు, ప్రథమ చికిత్స, విద్యుత్తు వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పేపర్ లీకేజీ వదంతులు వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ విధించాలని, జిరాక్స్ సెంటర్లు, ఇంటర్ నెట్ కేంద్రాలు పూర్తిగామూసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా తగిన సంఖ్యలో బస్సులను నడపాలని విద్యాశాఖ కార్యదర్శి కె శశిధర్ అన్నారు. పరీక్షల నిర్వహణలో ఫిర్యాదుల స్వీకరణకు కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబరు 18004251531 ఏర్పాటు చేశామన్నారు. ఆ మేరకు జిల్లా కేంద్రాల్లోనూ కంట్రోల్ రూమ్‌లు నెలకొల్పాలని కలెక్టర్లకు సూచించారు.పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టిపరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించొద్దని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలను సీసీ కెమెరాలతో అనుసంధానించి చీఫ్ సూపరింటెండెంట్ లైవ్ స్ట్రీమింగ్‌లో పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు రెగ్యులర్ ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్న సంగతి తెలిసిందే. ఇందులో మార్చి 1 నుంచి 19 వరకు ఫస్ట్ ఇయర్, మార్చి 3 నుంచి 20 వరకు సెకండ్ ఇయర్ పరీక్షలు నిర్వహించనున్నారు. మొత్తం 26 జిల్లాల్లో దాదాపు 10,58,892 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు. ఓపెన్ స్కూల్ సొసైటీ ఇంటర్ పరీక్షలు మార్చి 3 నుంచి 15 వరకు జరగనున్నాయి.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన వ్యవసాయాధికారి.. ఇదంతా కుట్రే అంటున్న రైతులు



హైదరాబాద్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలానికి చెందిన వ్యవసాధికారి లంచం తీసుకుంటూ దొరికిపోయినట్టుగా ఏసీబీ అధికారులు తెలిపారు. పత్తి పంట విక్రయించేందుకు టోకెన్ ఇచ్చేందుకు 30 వేలు డిమాండ్ చేసినట్టుగా ఓ రైతు ఫిర్యాదు చేయగా.. వల పన్ని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న తెలిపారు. అయితే.. పట్టుబడ్డ అధికారికి మండలంలోని అన్ని గ్రామాల రైతులు మద్దతుగా నిలిచారు. దీని వెనుక కుట్ర కోణం దాగి ఉందంటూ విలేజ్ గ్రూపుల్లో పోస్టులు పెడుతున్నారు.సాధారణంగా ఏ అధికారి అయినా.. లంచం తీసుకుంటూ ఏసీబీకి డబ్బుతో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోతే.. సామాన్యులు ఆ అధికారిని తిట్టినతిట్టు తిట్టకుండా తిడుతుంటారు. అందులోనూ వ్యవసాయాధికారులు ఎవరైనా దొరికిపోతే.. రైతులను ఎడిపించినోడు ఎవడూ బాగుపడడు.. పాపం పండింది.. అంటూ శాపనార్థాలు పెడుతూ తిడుతుంటారు. అలాంటిది.. ఓ వ్యవసాధికారి డబ్బుతో ఏసీబీకి దొరికిపోయినా.. రైతులు మాత్రం ఆ అధికారికి మద్దతుగా నిలుస్తున్నారు. ఆయను డబ్బు ఆశించే వ్యక్తి కాదని.. సౌమ్యుడని, రైతు కోసం పని చేసే అధికారి అంటూ సోషల్ మీడియాల్లో పోస్టులు పెడుతుండటం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల వ్యవసాయ అధికారి డి శాంతన్ కుమార్.. లంచం తీసుకుంటూ పట్టుపడినట్టుగా ఏసీబీ అధికారులు తెలిపారు. పత్తి పంటను విక్రయించేందుకు అవసరమైన కూపన్ల జారీ కోసం శాంతన్ కుమార్ రూ.30 వేలు డిమాండ్ చేశాడని ఓ రైతు ఏసీబీని ఆశ్రయించాడని.. ఆ డబ్బు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్టుగా ఏసీబీ అధికారులు అధికారిక ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేశారు.అయితే.. ఈ విషయం పలు మీడియాల్లో ప్రసారం చేయటంతో పాటు, ఆ నోటా ఈ నోటా, వాట్సప్ గ్రూపుల్లో వైరల్ అవుతూ మండలమంతా వ్యాపించింది. దీంతో.. రైతులు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. శాంతన్ కుమార్ అలాంటి అధికారి కాదని.. అతనికి మద్దతుగా నిలుస్తూ విలేజ్ గ్రూపుల్లో పెద్ద పెద్ద పోస్టులు పెడుతున్నారు. దీని వెనుక ఏదో పెద్ద కుట్రే ఉందని ఆరోపిస్తున్నారు."మంచి అధికారిని కోల్పోయాం దీని వెనక పత్తి వ్యాపారస్థుల హస్తం ఉంటుందని ప్రజల అభిప్రాయం. దీని వెనక రాజకీయ నాయకుల కూడా హస్తం ఉందని అనుమానముంది." అంటూ ఒక రైతు స్పదించగా.. శాంతన్ కుమార్ మీద ఏసీబీ దాడి కుట్రపూరితమేనని.. దీనిపై సమగ్ర విచారణ జరగాలని.. ఈ కుట్రలో బడా పత్తి దళారి హస్తం ఉందంటూ మరో రైతు అనుమానం వ్యక్తం చేశారు."గతంలో అశ్వాపురం మండలంలో వ్యవసాయ శాఖలో ఒక ఉద్యోగిని ఉపయోగించుకుని నకిలీ పత్రాలతో పత్తి కొనుగోళ్లలో భారీ అవినీతి జరిగిన విషయం అందరికీ తెలిసిందే. ఆ అవినీతి వ్యాపారికి సహకరించకపోవడం వల్లే నిజాయితీ గల అధికారిని అడ్డు తప్పించడానికే కుట్రపన్ని ఏసీబీ వలలో ఇరికించినట్లుగా మండల రైతులకు అర్థమవుతుంది. ఏఓ సాయి శాంతన్ కుమార్ అవినీతి అధికారి కాదని, దీనిలో కుట్రను ఛేదించి కుట్రదారులను గుర్తించాలి." అంటూ రామచంద్రాపురం మాజీ సర్పంచ్ కాక అశోక్ చెప్పుకొచ్చారు."రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే అధికారి. సౌమ్యుడు. వివాద రహితుడు. 24 గంటలు రైతులకు అందుబాటులో ఉండి సమస్యలకు వ్యవసాయపరమైన సూచనలు సలహాలు ఇచ్చి సమస్యలకు పరిష్కారం చూపే వ్యక్తి. కచ్చితంగా ఈ వివాదంపై కుట్ర కోణం దాగి ఉంది. ఏఓ లంచం తీసుకునే వ్యక్తి కాదు. ఈ విషయంపై సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేస్తున్నాం." అంటూ ఆవుల రవి అనే మల్లెల మడుగు రైతు పోస్టు పెట్టాడు."ఏవో సాయి శాంతన్ కుమార్ అశ్వాపురం మండలనికి వ్యవసాయ అధికారిగా వచ్చినప్పటి నుంచి ప్రతి రైతుకు సుపరిచితులు. రైతుకు ఏ ఇబ్బందులు ఉన్న పంట సమస్యలు ఉన్న వెంటనే స్పందించే అధికారి. ఆయన రైతులకు రైతుబంధు, రైతు బీమా.. లాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే స్పందించే గుణం ఆయనది. ఎక్కడ ఎప్పుడు ఏ రైతు దగ్గర లాలూచీ పడని కడిగిన ముత్యం లాంటి అధికారి ఆయన మంచి అధికారి. మంచివారికి ఎప్పుడు మంచే జరగాలని కోరుకుంటున్నా." అంటూ శ్యామల యాదగిరి రెడ్డి అనే రైతు తెలిపారు."అశ్వాపురం మండల రైతులు ఒక మంచి ఓవోను కొల్పోతున్నారు. ఇది చాలా భాదాకరం. అదికారులు గమనించాలి. దీన్ని మా మొండికుంట రైతులం ముక్తకంఠంతో ఖండిస్తున్నాం." అంటూ ఓ ఊరి రైతులంతా తమ మద్దతు ప్రకటించారు."రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే అధికారి. సౌమ్యుడు. వివాద రహితుడు. 24 రైతులకు అందుబాటులో ఉండి సమస్యలకు వ్యవసాయ పరమైన సూచనలు సలహాలు ఇచ్చి సమస్యలకు పరిష్కారం చూపే వ్యక్తి. కచ్చితంగా ఈ వివాదంపై కుట్ర కోణం దాగి ఉంది. ఏఓ అలాంటి వ్యక్తి కాదు. ఈ విషయంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం." అంటూ మొండికుంట మాజీ ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్ చెప్పుకొచ్చారు."ఏఓ రైతుల కోసం కష్టపడేతత్వం గలవారు. కొనుగోలు కేంద్రంలో సమస్యలు ఉంటే దగ్గరికి వచ్చి సలహాలు సూచనలు ఇచ్చి రైతులకు 24 గంటలు అందుబాటులో ఉండే వారు. ఇలా చెయ్యడం చాలా బాధాకరం." అంటూ ఓ రైతు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు."మండలంలో ఓ మంచి ఏఓ అధికారిని ఇలా అబాసుపాలు చేయడం చాలా దారుణమైన విషయం రైతులకు నిత్యం అందుబాటులో ఉండడం ఏదైనా సలహాలు సూచనలు చేయడంలో ముందుంటారు. ఎలాంటి సిన్సియర్ ఆఫీసర్‌కి ఏ విధమైన అన్యాయం జరగకూడదు. ఆఫీస్‌కి చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ప్రతి రైతుకు అన్ని విషయాలను అర్థమయ్యేలా తెలియపరిచే అధికారి సాయి శాంతన్. ఇలాంటి వ్యక్తికి వెన్నుపోటు పొడవడం చాలా దురదృష్టకరం. దీన్ని రైతులమందరము ముక్తకంఠంతో ఖండిస్తున్నాం." అంటూ పీఎసీఎస్ డైరెక్టర్ ఎంవీ రామకృష్ణ చెప్పుకొచ్చారు."ఏవో శాంత కుమార్ గారు మంచి వ్యక్తి. ఉద్యోగంలో అహర్నిశలు కష్టపడేవారు. రైతులు ఫోన్ చేస్తే గర్వం లేకుండా మంచిగా స్పందించేవారు. నేను ఏవోను అనే ఇగో ఉండేది కాదు. అశ్వాపురం మండల రైతులు ఒక మంచి ఏవోను కోల్పోతున్నారు. దయచేసి అధికారులు ఆలోచించాలి. రైతు పక్షపాతి సాయి శాంతన్ కుమార్‌పై ఏసీబీ దాడి దురదృష్టకరం." అని మరో రైతు పోస్టు పెట్టాడు."మండల వ్యవసాయ శాఖ అధికారిగా రైతు పక్షపాతిగా 24 గంటల పాటు రైతులకు, సేవలు అందించిన శాంతన్ కుమార్ మీద ఏసీబీ దాడి జరగడం దురదృష్టకరం. మండలంలో సమర్థ అధికారిగా పేరు తెచ్చుకున్న ఆయనపై కొందరు వ్యక్తులు కుట్ర పూరిత పన్నాగంతోనే ఏసీబీ రైడ్ జరిగింది. దీనిపై అధికారులు పూర్తిస్థాయిలో లోతైన విచారణ చేపట్టాలి." అని ఫీల్డ్ అసిస్టెండ్ పసిక భాస్కర్ అభిప్రాయపడ్డారు."ఈ మధ్యకాలంలో ఒక అధికారి మంచోడు, రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉంటాడని.. సపోర్ట్ చేయటం నిజంగా హర్షించదగ్గ విషయం. ఒక ఉద్యోగికి ఇంతకన్నా సర్టిఫికెట్ ఏమీ అవసరం లేదు." అంటూ రైతుల మద్దతుపై కామెంట్లు వస్తున్నాయి. మరి ఇంత మంది రైతులు మద్దతుగా నిలుస్తుండగా.. అధికారిపై నిజంగానే కుట్ర జరిగిందా అన్న అనుమానం కూడా వ్యక్తమవుతోంది.

## పాలీసెట్ 2025 పరీక్ష తేదీ ఖరారు.. ఇంతకీ ఎప్పుడంటే?

అమరావతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి 2025-26 విద్యా సంవత్సరానికి గానూ నిర్వహించనున్న పాలీసెట్ 2025 పరీక్ష తేదీ వెలువడింది. ఈ పరీక్షను ఏప్రిల్ 30న నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ పరీక్ష నిర్వహణకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 69 సమన్వయ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ ఏడాది పాలీసెట్ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం1.50 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యే అవకాశం ఉందని అధికారులు అంచానా వేస్తున్నారు. దరఖాస్తు ఫీజు కింద ఓసీ, బీసీ అభ్యర్థులు రూ.400, ఎస్సీ, ఎస్టీలు రూ.100 చెల్లించాల్సి ఉంటుందని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సాంకేతిక విద్యాశాఖను ఆదేశిస్తూ గురువారం విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన పాలీసెట్ 2025 నోటిఫికేషన్‌ను త్వరలోనే విడుదల చేయనుంది.

'పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఎస్జీటీలనే ఇన్విజిలేటర్లుగా నియమించాలి' ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు షెడ్యూల్ ప్రకారం మార్చి 17వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. అయితే పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో స్కూల్ అసిస్టెంట్లకు విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఏపీటీఎఫ్ అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు సీవీ ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ విధులకు సెకండరీ గ్రేడ్ టీచర్లను మాత్రమే నియమించాలని విన్నవించారు. స్కూల్ అసిస్టెంట్లను కొనసాగిస్తే సైన్సు సబ్జెక్టు వారికి గణితం కూడా తెలుసని, ఆయా పరీక్షల రోజున సబ్జెక్టు టీచర్లను తప్పించినా పరీక్షల్లో ఇబ్బందులు వస్తాయని పేర్కొన్నారు. టెన్త్ పరీక్ష కేంద్రాల్లో స్కూల్ అసిస్టెంట్లు, లాంగ్వేజ్ పండిట్లను నియమించేందుకు ప్రభుత్వం కూడా అనుమతించిందని, బోధించే సబ్జెక్టు పరీక్ష రోజున ఇన్విజిలేషన్ నుంచి ఆ సబ్జెక్టు టీచర్లను మినహాయించినట్లు పేర్కొన్నారు.

## శ్రీశైలంలో అన్యమతస్తుల దుకాణాలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



అమరావతి : శ్రీశైలం దేవస్థానం పరిసరాల్లో అన్యమతస్తులకు దుకాణాలు కేటాయించవద్దని 2015లో అప్పటి ఏపీ ప్రభుత్వం జీవో 425 జారీ చేసింది. ఆ జీవోను సవాల్ చేస్తూ పలువురు దుకాణదారులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు.. జీవో 425పై 2020లో స్టే విధించింది. అయితే.. స్టే ఉన్నప్పటికీ ఏపీ ప్రభుత్వం మళ్లీ టెండర్లు పిలవడంతో శ్రీశైలం ఆలయ పరిధిలోని కొందరు దుకాణదారులు మరోసారి సుప్రీం కోర్టుకు వెళ్లారు. దాంతో.. సుప్రీంకోర్టులో విచారణ జరగ్గా.. దుకాణాల వేలం టెండర్లను పొరపాటున జారీ చేశామని.. ప్రస్తుతం ఆ ఉత్తర్వులను విత్‌డ్రా చేసుకున్నామని ఏపీ ప్రభుత్వం న్యాయవాది తెలిపారు. దీనికి సంబంధించి ఎలాంటి గందరగోళ పరిస్థితులు లేకుండా శ్రీశైలం టెంపుల్‌తోపాటు స్థానిక అధికారులకు ఉత్తర్వులు ఇస్తామని వివరణ ఇచ్చారు. ఈ క్రమంలోనే.. జీవో 425 అమలు చేయొద్దని సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది.అలాగే.. శ్రీశైలంలో అన్యమతస్తులకు షాపులు కేటాయించవద్దన్న జీవో నెంబర్ 425పై స్టే కొనసాగుతుందని తెలిపింది. ఇక.. శ్రీశైలంలో అన్యమతస్తులకు షాపులు కేటాయించడంపై హిందూ ధార్మిక సంస్థలు గతంలో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. అన్యమతస్తుల దుకాణాలు వెంటనే తొలగించాలనే డిమాండ్‌తో కూడా ఆందోళనలు చేశాయి. దుకాణాల వేలంలో అన్యమతస్తులు పాల్గొనవద్దని పలు హిందూ సంఘాలు వేలాన్ని కూడా అడ్డుకున్నాయి. దాంతో.. అప్పట్లో ఆ వేలం పాటను అధికారులు నిలిపివేశారు. వివాదం నేపథ్యంలో అన్యమతస్తులకు షాపులు కేటాయించవద్దంటూ ఏపీ ప్రభుత్వం జీవో తీసుకొచ్చింది. ఈ జీవోను దుకాణదారులు సుప్రీంకోర్టులో సవాల్ చేయడంతో స్టే విధించింది.

**శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు.. రెండో రోజు విశిష్టత ఏంటంటే..**

నంద్యాల జిల్లా శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సంబరాలు అంబరాన్నంటాయి. రెండవ రోజు భ్రమరాంబ సమేతుడైన మల్లికార్జునస్వామి బృంగివాహనాధీశులై భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీశైలం ఆలయం విద్యుత్ దీపకాంతులతో మిరిమిట్లు గొలుపుతూ భక్తులను ఆకట్టుకుంది. ఆలయంలో ఉదయం నుంచి రాత్రి వరకు అర్చకులు,వేదపండి తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమప శేదేవి అలంకార మండపంలో బృంగివాహనంలో ఆవహింపజేసి అర్చకస్వాములు వాహన పూజలు నిర్వహించి ప్రత్యేక హారతులి చ్చారు.అనంతరం శ్రీస్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను విద్యుత్ దీప కాంతుల నడుమ కన్నులపండువగా గ్రామోత్సవానికి తరలివెళ్ళగా రాజగోపురం గుండ బృంగివాహనాధీశులైన స్వామిఅమ్మవార్లను ఊరేగింపుగా బాజా బజంత్రీల నడుమ బ్యాండ్ వాయిద్యాలతో అంగరంగ వైభవంగా శ్రీశైలం పురవీధుల్లో విహారించేందుకు బృంగివాహానంపై స్వామి అమ్మవార్లు విహారిస్తుండగా భక్తులు అధికసం ఖ్యలో పాల్గొని కనులారా దర్శించుకుని కర్పూర నీరాజనాలర్పించారు.ఉత్సవమూర్తుల ముందు కళాకారుల ఆటపాటలు నృత్యాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ వాహనసేవ పూజ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాసరావు దంపతులు అర్చకులు అధికారులు పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# Panvel Roads To Be Restructured: Land Acquisition Begins For Expansion; Traffic Relief On These Roads



Panvel Municipal Corporation (PMC) has decided to widen three major roads in the city at an estimated cost of Rs 20 crore, according to a Hindustan Times (HT) report. A notification for land acquisition has been issued, and work will begin once the process is completed.The roads to be widened are Lokmanya Bal Gangadhar Tilak Marg, Mahatma Jyotiba Phule Marg, and Ram Ganesh Gadkari Marg. Certain sections of these roads are currently too narrow, causing frequent traffic congestion. After the widening, each road will be 30 feet wide.Ram Ganesh Gadkari Marg: Adarsh Hotel to Swatantryaveer Savarkar Chowk.Since the project requires land that belongs to some property owners, PMC sent a proposal to the subdivision office, which issued a notification on Wednesday. Property owners affected by the project will receive compensation under the Land Acquisition Act, 2013.According to a PMC official, around 5,430 square metres of land will be required for the widening. Some houses and buildings along these roads will need to be moved a few metres to make space. "The land acquisition process is expected to take a few months, after which the road widening work will begin immediately. PMC has allocated ?20 crore for the project," the official said.In recent months, PMC has removed several illegal structures to improve traffic movement in the city, which has 10 major roads. With a rising number of vehicles, traffic congestion has become a common problem, particularly during festivals.To ensure smoother travel, municipal commissioner Mangesh Chitale has directed the town planning department to widen key roads. The project aligns with the revised draft development plan, which aims to improve infrastructure in the city.

# Delhi CM Rekha Gupta, Cabinet Ministers Perform Yamuna Aarti

Delhi's newly inaugurated Chief Minister, Rekha Gupta, along with her cabinet and Delhi BJP leader Virendra Sachdeva, recently participated in a Yamuna Aarti at Vasudev Ghat, marking the beginning of her tenure. Following the ceremony, a cabinet meeting was scheduled to outline the distribution of ministerial roles within her government. This ritual underscores the administration's commitment to rejuvenating the Yamuna River, a promise that was a cornerstone of their campaign."Today, during the aarti of Maa Yamuna, we remembered our resolution to clean the river. We will use the needed resources, and it will be our priority..." emphasized Delhi CM Rekha Gupta after the spiritual event. This statement reaffirms the government's dedication to addressing the pollution issues plaguing the Yamuna. Their proposed strategies for river revitalization were detailed in the BJP's "Viksit Bharat Sankalp Patra", pledging the establishment of a "Yamuna Kosh" aimed at funding the river's clean-up and riverfront development initiatives.Efforts to restore the Yamuna's health began in earnest, with actions initiated four days before Gupta's oath-taking ceremony. The Lieutenant Governor's office has outlined a comprehensive strategy focusing on removing pollutants and enhancing the river's sewage and effluent treatment capabilities. This involves clearing the river and its adjoining drains of trash and silt, notably from the Najafgarh drain, a major pollution contributor. Additionally, plans to increase sewage treatment to 1,000 million gallons daily and boost effluent treatment plant capacity to 220 million liters per day have been set in motion.Moreover, the Lieutenant Governor has ensured ongoing supervision of both industrial entities and sewage and wastewater treatment facilities to maintain the river's cleanliness. Such proactive measures, including the use of skimmers, weed harvesters, and a dredger for debris and silt extraction, signify the government's earnest efforts towards fulfilling its environmental commitments.The BJP's recent electoral triumph in Delhi, securing 48 of the 70 assembly seats, was significantly influenced by public dissatisfaction with the previous administration's handling of civic issues. These included the deteriorating condition of the Yamuna River, escalating air pollution levels, and the Aam Aadmi Party's ineffectiveness in urban clean-up despite controlling the civic body. The victory marks the party's return to power in the capital after a 28-year hiatus, fueled by allegations of corruption against Arvind Kejriwal's Aam Aadmi Party and widespread concern over environmental and cleanliness issues.

# ED Conducts Raids At Simran Preet Panesar, Accused In Canada's Biggest Gold Heist



..The Enforcement Directorate (ED) conducted a raid on Friday at the residence of Simran Preet Panesar, a 32-year-old man wanted across Canada in connection with the April 2023 gold robbery at the North American nation's Toronto Pearson International Airport.A team of ED officials arrived at Panesar's home in Mohali's Sector 79 and began questioning him. The case falls under Section 2 (1) (ra) of the PMLA, which addresses cross-border crimes and the transfer of proceeds of such crimes to India, Indian Express reported.A senior official told the English daily: "Any conduct by a person at a place outside India which constitutes an offence at that place and which would have constituted an offence specified in Part A, Part B or Part C of the Schedule, had it been committed in India and if such person [transfers in any manner] the proceeds of such conduct or part thereof to India".The heist occurred on April 17, 2023, when an air cargo container with over 22 million Canadian dollars worth of gold bars and foreign currency was stolen from a secure storage facility using fake documents. The shipment, which arrived on an Air Canada flight from Zurich, Switzerland, was offloaded and transported to a separate location on airport property before being reported missing the next day.Canadian police have arrested six individuals, including people of Indian origin, in connection with the theft.The stolen cargo included 6,600 bars of .9999 pure gold, weighing 400 kilograms and valued at over 20 million dollars and Canadian dollars 2.5 million worth in foreign currency, according to a report in PTI.In an earlier statement, the police said that investigators seized one kilogramme of gold worth approximately Canadian dollars 89,000, believed to be from the theft, smelting equipment, and approximately 434,000 dollars in Canadian currency.

# Why Modi asked Pawan Kalyan about Himalayas?



As we had reported earlier, the deputy chief minister of Andhra Pradesh, Pawan Kalyan accompanied chief minister Chandrababu on the official visit to the nation capital of Delhi today. This visit is to take part in the wearing in ceremony of Delhi chief Minister Rekha Gupta.While this event was happening earlier in the day today, there was one very interesting interaction that happened between Prime Minister Modi and deputy chief Minister Pawan Kalyan. The two of them appeared to be indulging in an animated conversation about some topic.After the completion of this event, Media asked Pawan Kalyan to comment on the topic that he was discussing with Modi and the reason why they were smiling while interacting.In response to this, Kalyan said Prime Minister Modi asked him about Himalayas and that is the reason why they indulged in a comical conversation.“I was not expecting Modi ji to speak about such a topic with me on stage. After seeing me and my traditional attire, Modi G asked me if I am leaving everything and taking Sanyasam to go to Himalayas. I then replied him that it is not going to happen in the near future, and there is still a lot of time for it.” Kalyan revealed.It is evident that Modi and Kalyan had a very funny topic to discuss on stage today, and this conversation sparked a bright smile on their faces while they spoke with each other for a few minutes.The point to be noted here is that Pawan Kalyan has completely revamped his styling choices. He is only wearing spiritual and Sanatana outfits these days. This could be the reason why Modi found his appearance very amusing today and asked him whether he is going to Himalayas.

# Threat To Jagan’s Life, YCP Says, Asks Central Security



It is already known that YSR Congress has been Arijit. The narrative that YS Jagan is not receiving adequate security from the government of Andhra Pradesh. Now, they’ve cited the recent example of Guntur Mirchi Yard visit where Jagan wasn’t provided police security to push their cause further.Citing this incident, YSR Congress has stated that Jagan’s life is at threat now and asked the central government for additional security cover for Jagan.In the letter to the prime minister of India, Narendra Modi, YSR Congress MP, Midhun Reddy wrote “Due to the negligence of the government, there also have been incidents of attacks by miscreants on Shri YS Jagan Mohan Reddy's residence. This is not an isolated incident but appears to be a part of a larger conspiracy orchestrated by the coalition government to curtail his movement even at the cost of putting his life at risk.”It’s further added that such targeted actions of the coalition government keeping former Chief Minister's life at risk create a sort of panic among the public in general and set a dangerous precedent which is against the The recent visit to the Guntur Mirchi Market Yard exposed the alarming lack of security presence, despite prior intimation to the concerned, officials.This negligence raises serious questions about the intent behind such a lapse, especially considering the fact that the Former CM has Z+ category protection by the central agencies. The present coalition Government of Andhra Pradesh has systematically downsized his security detail which has exacerbated the situation.The condition of bullet-proof vehicles provided for his protection is deteriorated, and there have been repeated lapses in security during his district visits and the Guntur Mirch Yard incident is the latest, it is concluded.Now that the Jagan party has made a strong case for added security, it has to be seen if the central government will be lenient enough to grant the same.

# Kash Patel Appointed FBI Director in Historic Move



In a historic move, the Trump administration has confirmed Kash Patel as the new Director of the Federal Bureau of Investigation (FBI), marking a significant moment for Indian-Americans. The United States Senate ratified Patel's nomination for a decade-long tenure, with the official announcement signaling a new era for the esteemed agency. Known for its global reputation as a premier law enforcement body, the FBI's leadership role is both powerful and demanding, and Patel's appointment underscores the trust placed in him by the administration.Kashyap Pram od Vinod Patel, better known as Kash Patel, has been a key figure within the Trump campaign, signifying his close ties and alignment with the administration's vision. His ascendancy to the role of FBI Director not only reflects his personal achievements but also highlights the growing influence of Indian-origin individuals in the United States' political and security landscape. Patel is expected to bring a fresh dynamism to the bureau, with plans to unveil several sensitive documents, including those related to Epstein Island, which have sparked widespread controversy and interest.As Patel prepares to assume office, there is a palpable sense of anticipation regarding the direction he will steer the FBI. His track record suggests a proactive approach to transparency and reform, aiming to enhance the bureau's operations and address some of the most pressing issues facing the agency today. This appointment is not only a testament to Patel's capabilities and the confidence placed in him by President Trump but also a source of pride for the Indian-American community. It highlights the increasing diversity and representation of ethnic minorities in significant positions of authority within the United States. The decision by the Trump administration to nominate Patel, and the subsequent Senate approval, has been met with optimism and approv al from various quarters. It represents a pivotal moment in the FBI's history, as the bureau looks forward to a decade under Patel's leadership. His unique perspective and commitment to justice are expected to invigorate the agency's mission and foster a culture of accountability and innovation.In conclusion, Kash Patel's appointment as the FBI Director is a landmark event that signifies both a personal achievement for him and a broader acknowledgment of the contributions of the Indian-American community to the United States. As he gears up to take on the challenges of this critical role, there is widespread interest in how his leadership will impact the FBI and its operations in the coming years.

# NRI Deposits Soar 43% from April to December 2024!

The Reserve Bank of India (RBI) data revealed a significant increase in remittances into non-resident Indian (NRI) bank accounts, showcasing a 42.8 percent rise from April to December 2024, in comparison to the corresponding period in 2023. This surge resulted in a deposit amount of $13.33 billion during 2024, a notable growth from the $9.33 billion recorded in 2023. By the end of December 2024, the cumulative NRI deposits reached an impressive $161.8 billion, up from $146.9 billion at the same time the previous year.A substantial portion of these inflows was attributed to Foreign Currency Non-Resident (FCNR(B)) deposits, witnessing an inflow of $6.46 billion in the April-December 2024 period. This figure is almost double the $3.45 billion seen in the same timeframe in 2023. FCNR(B) accounts, which allow NRIs to hold fixed deposits in freely convertible foreign currencies for periods up to five years, thus safeguarding their savings against currency fluctuations, saw their total outstanding amount escalate to $32.19 billion by the end of 2024.To further entice foreign currency inflows and bolster the Indian rupee against the US dollar, the RBI made a strategic move by elevating the interest rate ceiling on FCNR(B) deposits. This policy adjustment permits banks to offer more competitive returns on these deposits. Such financial incentives are designed to attract a higher volume of foreign currency, providing a stronger financial buffer for the rupee.In addition to FCNR(B) deposits, other NRI deposit categories also experienced growth. Non-Resident External (NRE) accounts saw an increase in inflows, receiving $3.57 billion, up from $2.91 billion in the previous year. By December 2024, the total outstanding amount in NRE deposits reached $99.56 billion. Similarly, Non-Resident Ordinary (NRO) accounts also reported an increase, with inflows of $3.29 billion and an outstanding total of $30.04 billion by the end of December 2024.This influx of funds not only underscores the confidence of the Indian diaspora in the Indian banking system but also contributes significantly to the financial stability of the country. With the RBI's proactive measures to enhance returns on deposits, the upward trend in NRI deposits is likely to continue, providing a robust support system for the Indian rupee and contributing to the overall economic resilience of India.

# Sonia Gandhi Hospitalized for Gastrointestinal Issue, Health Stable



Sonia Gandhi, aged 78, leader of the Congress party, has recently been taken to Sir Ganga Ram Hospital in Delhi for medical attention, stirring unease within the party. Reports indicate that she was admitted due to a gastrointestinal issue and is now under the care of Dr. Samir Nanda, a gastroenterology specialist. The hospital's management, led by Ajay Swaroop, has reassured the public that Gandhi's health is stable and there's no significant cause for alarm, forecasting her discharge for Friday morning.The concern within the Congress party escalated following the news of Gandhi's hospitalization, with many party members expressing worry over her well-being. This episode has highlighted the deep respect and concern party leaders and workers have for Gandhi, underlining her pivotal role within the organization. She was last seen in Parliament on February 13, attending the budget session, before her hospital admission on a Thursday morning.Ajay Swaroop, Chairman of the Ganga Ram Hospital Board of Management, conveyed a reassuring message regarding Gandhi's health, stating, "There is no need for major concern." This statement was aimed at alleviating the heightened anxieties surrounding her condition. The anticipation of her recovery and discharge by Friday adds a hopeful note to this episode, reflecting the collective wishes of her supporters and colleagues for her swift return to health.

# Hyderabad Doctor Dies After Jumping into Tungabhadra River in Hampi



In a devastating turn of events, Dr. Ananyarao, a young physician from Hyderabad, tragically lost her life during a leisure trip to Hampi, Karnataka. While enjoying a swim with friends in the Tungabhadra River, she was carried away by the river's powerful currents after leaping from a rock 25 feet high. This sorrowful incident has deeply affected her loved ones and shocked the wider community.During their visit to Hampi, which began on Tuesday, Dr. Ananyarao and her companions were staying in a guesthouse located in Sanapur village. The following afternoon, they decided to take a swim in the Tungabhadra River, a decision that led to unforeseen tragedy. Eyewitnesses recounted that after Dr. Ananyarao jumped into the river from a rocky outcrop, she was immediately overwhelmed by the strong flow of the river, rendering her unable to surface.Efforts to save Dr. Ananyarao were swiftly initiated by her friends and nearby locals, but, regrettably, these attempts were in vain. The challenging terrain of the river, characterized by its flow through rocky caves, presented significant obstacles to the rescue operation. Specialized divers and local police were involved in a strenuous search effort that lasted for hours.Ultimately, the search team recovered Dr. Ananyarao's body on Thursday morning, bringing a tragic closure to the rescue mission. The loss of Dr. Ananyarao has left an indelible mark on her family and friends, plunging them into mourning. Adding to the heartbreak, a video capturing the moment of Dr. Ananyarao's fatal jump, filmed by one of her friends, has been widely circulated on social media, drawing attention to the perilous incident.

# Deputy CM says that problem is not solvable



Despite being one of the most lovable cities in India, Bengaluru always struggles with the age old problem of traffic, irregularities, and congested roads. No matter which government is empowered, the road problem and traffic issues will always be there, and this is one of the main complaints about this otherwise beautiful city.When this topic was brought up in front of the deputy chief minister of Karnataka DK Shivakumar, he had a very interesting response and it is going viral on social media now.When asked to comment about the traffic situation and the subsequent congested roads in Bengaluru, the deputy chief minister had a very interesting reaction as he said it is impossible to solve this issue in the near future.Siva Kumar said the roadway facilities in the city and the traffic issues cannot be solved in the next three years of Congress in your here as this problem requires a deep rooted solution. He said right from the planning level, these roads are meant to be congested in view of the massive hike in population here.The deputy chief minister gave the implication that roads and traffic issues are going to be there in Bengaluru in the near future as well, and it is the responsibility of the public to navigate the same and go ahead.The fact that the deputy chief minister himself said a crucial and public centric issue like traffic congestion cannot be solved in his tenure reflects the kind of situation that is being observed in the city currently.But either way, we see politicians at least promising to solve an issue when speaking about it on public forums. But in the case of Bengaluru, the traffic issue is so very unsolvable that the deputy chief minister made a public comment that it simply cannot be solved.










## ఆ తప్పిదాలే మా ఓటమిని శాసించాయి: బంగ్లాదేశ్ కెప్టెన్



..పవర్ ప్లేలోనే 5 వికెట్లు కోల్పోవడంతో పాటు చెత్త ఫీల్డింగ్ తమ ఓటమిని శాసించిందని బంగ్లాదేశ్ కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ షాంటో అన్నాడు. పవర్ ప్లేలో వికెట్లు తీసినా.. ఫీల్డింగ్‌లో తప్పిదాలు చేయకున్నా ఫలితం మరోలా ఉండేదని అభిప్రాయపడ్డాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా దుబాయ్ వేదికగా గురువారం ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో టీమిండియా 6 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌ను ఓడించింది.

**ఫీల్డింగ్ తప్పిదాలు..**

ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన నజ్ముల్ హొస్సేన్ షాంటో.. ఫీల్డింగ్ తప్పిదాలు విజయవకాశాలను దెబ్బతీసాయని తెలిపాడు. 'పవర్ ప్లేలోనే ఐదు వికెట్లు కోల్పోవడం మాకు తీరని నష్టం చేసింది. కానీ హృదయ్, జకేర్ అద్భుతంగా బ్యాటింగ్ చేసి పోరాడే లక్ష్యాన్ని అందించారు. కానీ మేం ఫీల్డింగ్‌లో చాలా తప్పిదాలు చేశాం. కీలకమైన క్యాచ్‌లను వదిలేయడంతో పాటు పలు రనౌట్ అవకాశాలను చేజార్చుకున్నాం. ఈ క్యాచ్‌లు పట్టినా.. రనౌట్లు చేసినా ఫలితం మరోలా ఉండేది.

**వారిని ఔట్ చేసి ఉంటే..**

హృదయ్, జకేర్ మాత్రం అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. ముఖ్యంగా భారత స్పిన్నర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. తదుపరి మ్యాచ్‌ల్లోనూ వారు ఇదే జోరును కొనసాగిస్తారని ఆశిస్తున్నా. ఎక్స్‌ట్రా స్పిన్నర్ తీసుకోవాల్సిందని నేను అనుకోవడం లేదు. కొత్త బంతితో వికెట్లు తీసి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. ఇటీవలే మేం పాకిస్థాన్‌లో ఆడాం. రావల్పిండి పరిస్థితులను మా ఆటగాళ్లు అడాప్ట్ చేసుకుంటారని నేను భావిస్తున్నా.'అని నజ్ముల్ షాంటో చెప్పుకొచ్చాడు.

**టౌహిడ్ శతకం..**

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 49.4 ఓవర్లలో 228 పరుగులకు కుప్పకూలింది. టౌహిడ్ హృదయ్(118 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 100) సెంచరీతో రాణించగా.. జకేర్ అలీ(114 బంతుల్లో 4 ఫోర్లతో 68) హాఫ్ సెంచరీతో అతనికి అండగా నిలిచాడు. 35 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన కష్టాల్లో ఉన్న బంగ్లాదేశ్‌ను జకేర్ అలీ, టౌహిడ్ హృదయ్ ఆదుకున్నారు. 6వ వికెట్‌కు 154 పరుగులు జోడించారు. భారత బౌలర్లలో మహమ్మద్ షమీ(5/53) ఐదు వికెట్లు తీయగా.. హర్షిత్ రానా(3/31) మూడు, అక్షర్ పటేల్(2/43) రెండు వికెట్లు పడగొట్టారు.

**శుభ్‌మన్ గిల్ సెంచరీ..**

అనంతరం భారత్ 46.3 ఓవర్లలో 4 వికెట్లకు 231 పరుగులు చేసి గెలుపొందింది. శుభ్‌మన్ గిల్(129 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 101 నాటౌట్) అజేయ సెంచరీతో చెలరేగగా.. రోహిత్ శర్మ(36 బంతుల్లో 7 ఫోర్లతో 41), కేఎల్ రాహుల్(47 బంతుల్లో ఫోర్, 2 సిక్స్‌లతో 41 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. బంగ్లాదేశ్ బౌలర్లలో రిషద్ హుస్సేన్ రెండు వికెట్లు తీయగా.. టస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్ రెహ్మాన్ తలో వికెట్ పడగొట్టారు.

## సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు గుడ్ న్యూస్.. తిరిగి రానున్న కెప్టెన్!



ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభమైంది. ఐసీసీ టోర్నమెంట్లలో ఎప్పుడూ బలంగా కనిపించే ఆస్ట్రేలియా జట్టు ఈ సారి కాస్త బలహీనంగా కనిపిస్తోంది. దీనికి కారణం ఆ జట్టులోని కీలక ఆటగాళ్లు గాయాల కారణంగా టోర్నమెంట్ నుంచి నిష్క్రమించడమే. ఇదే కాకుండా ఈ ఆటగాళ్లు ఐపీఎల్ 2025 నుంచి బయటపడే ముప్పును కూడా ఎదుర్కొంటున్నారు.ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమ్మిన్స్, ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్ వంటి మ్యాచ్ విన్నింగ్ ఆటగాళ్లు గాయాల కారణంగా ఇప్పటికే ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నుంచి వైదొలిగారు. ఈ నేపథ్యంలో ఈ ఆటగాళ్లను సొంతం చేసుకున్న ఐపీఎల్ జట్ల కూడా కాస్త ఆందోళన పెరిగింది. ఈ క్రమంలో ఈ ముగ్గురు ఆటగాళ్లలో ఒకరు ఐపీఎల్ లో ఆడేందుకు సిద్ధమవుతున్నట్లు సూచించారు. అతడెవరో కాదు సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ గా వ్యవహరించిన పాట్ కమ్మిన్స్.ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి పాట్ కమ్మిన్స్ నిష్క్రమించిన తర్వాత స్టీవ్ స్మిత్ ఆ టోర్నమెంట్ కోసం ఆస్ట్రేలియా జట్టుకు కెప్టెన్ గా ఎంపికయ్యాడు. ఆస్ట్రేలియా జట్టు తన ఛాంపియన్స్ ట్రోఫీ పోరును ఇంగ్లాండ్ తో జరిగే మ్యాచ్ తో ప్రారంభిస్తుంది. ఇదిలా ఉండగా తాజాగా ఐపీఎల్ లో ఆడడం గురించి పాట్ కమ్మిన్స్ కీలక వివరాలను వెల్లడించాడు.

# మూవీ రివ్యూ : జాబిలమ్మ నీకు అంత కోపమా



**నటీనటులు: పవిష్-అనిఖ సురేంద్రన్-ప్రియ ప్రకాష్ వారియర్-మాథ్యూ థామస్-శరత్ కుమార్-ఆడుగళం నరేష్-శరణ్య-రబియా ఖాతూన్-రమ్య రంగనాథన్ తదితరులు**

**సంగీతం: జి.వి.ప్రకాష్ కుమార్**

**ఛాయాగ్రహణం: లియోన్ బ్రిట్టో**

**నిర్మాతలు: కస్తూరి రాజా-విజయలక్ష్మి**

**రచన-దర్శకత్వం: ధనుష్**

కథ: ప్రభు (పవిష్) ఒక షెఫ్. బ్రేకప్ అయిన తన లవ్ స్టోరీ గురించి బాధ పడుతున్న అతడికి పెళ్లి చేయాలని తల్లిదండ్రులు నిర్ణయిస్తారు. పెళ్లి కూతురు తన క్లాస్ మేటే అని తెలుసుకున్న ప్రభు.. తనతో కొన్ని రోజులు ట్రావెల్ చేయాలనుకుంటాడు. ఈ క్రమంలోనే తన లవ్ స్టోరీ గురించి ఆమెకు చెప్పడం మొదలుపెడతాడు. ప్రభును ఎంతో ఇష్టపడి తనతో పెళ్లికి సిద్ధమవుతుంది నిల. కానీ వీరి ప్రేమకు నిల తండ్రి అడ్డుగా నిలుస్తాడు. అయినా నిలనే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్న ప్రభు.. ఉన్నట్లుండి మనసు మార్చుకుని ఆమెను అవాయిడ్ చేయడం మొదలుపెడతాడు. తన ప్రవర్తన నచ్చక అతడికి బ్రేకప్ చెప్పి వెళ్లిపోయిన నిల.. కొన్నాళ్లకు తన శుభలేఖను ప్రభుకు పంపుతుంది. ఈ కథంతా చెప్పాక.. తాను పెళ్లి చేసుకోవాలనుకుంటున్న అమ్మాయి సలహాతోనే నిల పెళ్లికి వెళ్తాడు ప్రభు. ఇంతకీ నిలను గతంలో ప్రభు ఎందుకు అవాయిడ్ చేశాడు.. నిల పెళ్లికి వెళ్లి అక్కడ అతనేం చేశాడు.. అక్కడేం జరిగింది.. చివరికి వీరి జీవితాలు ఏ తీరానికి చేరాయి అన్నది మిగతా కథ.

కథనం-విశ్లేషణ: నటుడిగా ధనుష్ ప్రతిభ ఏంటో కొత్తగా చెప్పాల్సిన పని లేదు. అయితే తనలో మంచి దర్శకుడు కూడా ఉన్నాడని అతను ఇప్పటికే తీసిన రెండు చిత్రాలతో చాటాడు. తొలి చిత్రం 'పవర్ పాండి'లో ఒక నడివయస్కుడి కథను హృద్యంగా చెప్పి తననొక ఫ్యామిలీ సినిమాల దర్శకుడిలా పరిచయం చేసుకున్నాడు ధనుష్. ఆ తర్వాత రెండో చిత్రం 'రాయన్'తో తనలో ఒక యాక్షన్ డైరెక్టరూ ఉన్నాడని రుజువు చేసుకున్నాడు. ఇప్పుడతను యూత్ ఫుల్ రొమాంటిక్ కామెడీలను కూడా బాగానే డీల్ చేయగలనని చాటాడు 'జాబిలమ్మ నీకు అంత కోపమా'తో. ఇదేమీ కొత్తగా అనిపించే కథ కాదు. ఇందులో గొప్ప మలుపులేమీ ఉండవు. ఎన్నోసార్లు చూసిన కథలాగే అనిపించినా.. బోర్ కొట్టించకుండా సరదాగా సాగిపోవడం దీని ప్రత్యేకత. నేటి యువత మనస్తత్వాలకు అద్దం పడుతూ.. ట్రెండీగా సాగిపోయే సన్నివేశాలు యువతకు బాగానే నచ్చుతాయి. ఓవైపు ఏముంది ఇందులో అనిపిస్తూనే.. ఇంకోవైపు ఈమాత్రం వినోదం సరిపోదా అనిపించే జాలీ టైపు టైంపాస్ సినిమా 'జాబిలమ్మ నీకు అంత కోపమా'.

ఎ యూజువల్ లవ్ స్టోరీ.. ఇదీ 'జాబిలమ్మ నీకు అంత కోపమా' చిత్రానికి ధనుష్ పెట్టిన ట్యాగ్ లైన్. నిజంగా ఇదేమీ భిన్నమైన.. విశేషంగా అనిపించే ప్రేమకథ కాదు. ఒక సగటు ప్రేమకథలో ఏం జరుగుతుందో ఇందులోనూ అదే జరుగుతుంది. అబ్బాయి-అమ్మాయి అనుకోకుండా కలవడం.. ఒకరంటే ఒకరికి ఇష్టం ఏర్పడడం.. ఇంతలో అబ్బాయిని తీసుకెళ్లి తన తండ్రికి అమ్మాయి పరిచయం చేయడం.. బాగా డబ్బున్న ఆ తండ్రి జీవితంలో ఇంకా స్థిరపడని ఆ మిడిల్ క్లాస్ అబ్బాయిని మెచ్చకపోవడం.. ఆ తండ్రి వల్ల అబ్బాయి-అమ్మాయి మధ్య బ్రేకప్ కావడం.. అమ్మాయి మరో వ్యక్తిని పెళ్లి చేసుకోబోతుంటే అబ్బాయి తన పెళ్లికి వెళ్తే అక్కడ ఇద్దరిలోనూ రియలైజేషన్ రావడం.. ఇలా ఒక టెంప్లేట్లో సాగిపోయే సినిమా ఇది. తన నుంచి విడిపోయిన హీరోయిన్ పెళ్లికి హీరో వెళ్లాడు అంటేనే.. అక్కడ చివరికి ఎమోషనల్ గా ఏదో జరిగి ఇద్దరూ తిరిగి కలుస్తారనే ఫీలింగ్ ప్రేక్షకులకు వచ్చేస్తుంది. ఎందుకంటే తెలుగులో ఈ తరహాలో లెక్కలేనన్ని సినిమాలు వచ్చాయి మరి. ఐతే ఎక్కడా కథ గురించి ఎక్కువ ఆలోచించనివ్వకుండా.. సరదా సన్నివేశాలతో కథనాన్ని పరుగులు పెట్టించడంలో ధనుష్ విజయవంతం అయ్యాడు.

మామూలుగా ప్రేమకథల్లో ఫోకస్ అంటే ప్రేమ జంట మీదే ఉంటుంది. వాళ్లే సినిమాకు ఆకర్షణ అవుతారు. లవ్ సీన్సే యువతను ఎక్కువ ఆకట్టుకుంటాయి. ఐతే 'జాబిలమ్మ నీకు అంత కోపమా'లో మాత్రం హైలైట్ అయింది హీరో హీరోయిన్లు కాదు.. హీరో ఫ్రెండు పాత్ర చేసిన మాథ్యూ థామస్. 'ప్రేమలు' చిత్రంలో చిన్న పాత్రతోనే బాగా నవ్వించిన ఈ మలయాళ కుర్రాడు.. 'జాబిలమ్మ..' సినిమాకు ప్రధాన ఆకర్షణగా మారాడు. సినిమాలో నవ్వులు పంచే బాధ్యత మొత్తం తనే తీసుకున్నాడు. అతను చేసిన రాజేష్ పాత్రే లేకుంటే ఈ సినిమా బోరింగ్ గా తయారై ఉండేదనడంలో సందేహం లేదు. ఈ పాత్ర తెర మీద కనిపిస్తే చాలు ప్రేక్షకుల ముఖాల్లో నవ్వులు విరుస్తాయి. అంత ఫన్నీగా ఆ పాత్రను డిజైన్ చేశాడు ధనుష్. సినిమా ఎక్కడ కొంచెం డౌన్ అవుతోందన్నా.. రాజేష్ క్యారెక్టర్ అందుకుని ప్రేక్షకుల్లో జోష్ తీసుకొస్తుంది. ముఖ్యంగా గోవాలో పెళ్లి నేపథ్యంలో నడిచే ఎపిసోడ్ అంతటా రాజేష్ పాత్ర బోలెడంత వినోదాన్నందిస్తుంది. చివరి అరగంటలో కథ ఎమోషనల్ గా మారినా.. రాజేష్ పాత్ర మాత్రం ఇంకోవైపు నవ్వులు పంచుతూనే ఉంటుంది.

ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అయిన ప్రియాంక మోహన్ సాంగ్ తెర మీద కూడా బాగుంది. అది వచ్చే టైమింగ్.. ఆ పాట తాలూకు జోష్ ద్వితీయార్ధానికి బలమయ్యాయి. ఐతే కథకు కీలకం అయిన ప్రేమకథను మాత్రం ధనుష్ సరిగా డీల్ చేయలేదనిపిస్తుంది. చాలా సీన్లు పైపైన లాగించేశాడు. డెప్త్ లేదు. ప్రథమార్థంలో లవ్ స్టోరీని లైట్ గా తేల్చేయడం వల్ల.. ద్వితీయార్ధంలో ఎమోషన్ అనుకున్నంతగా పండలేదు. హీరో హీరోయిన్లు విడిపోతున్నపుడు ఒక ఫీల్ కలగనపుడు.. మళ్లీ వాళ్లిద్దరూ కలవాలనే తపన కలగడమూ కష్టమే. అందుకే పతాక సన్నివేశాలు కొంచెం నాటకీయంగా అనిపిస్తాయి. ఐతే వినోదపు మాయాజాలంలో ఇలాంటివి కొట్టుకుపోతాయి. సినిమాకు ఇచ్చిన ముగింపు కొందరికి సరదాగా అనిపించొచ్చు. అది కొందరికి అతిగానూ తోస్తుంది. అంతలోనే సీక్వెల్ ప్రకటించడంతో ధనుష్ ఇలాంటి ఎండింగ్ ఇచ్చాడేమో అని కూడా అనిపిస్తుంది. ఓవరాల్ గా చెప్పాలంటే 'జాబిలమ్మ నీకు అంత కోపమా'లో ధనుష్ ఒక సగటు ప్రేమకథనే వినోదపు పూతతో యూత్ కు నచ్చేలా చెప్పాడు. ఎక్కువ అంచనాలు పెట్టుకోకుండా టైంపాస్ వినోదం కోరుకుంటే.. ఆ మేరకు ఢోకా లేని సినిమా ఇది.

నటీనటులు: ధనుష్ మేనల్లుడైన పవిష్ ఈ చిత్రంలో లీడ్ రోల్ చేశాడు. అతను చూడ్డానికి చాలా యావరేజ్ గా అనిపిస్తాడు. ఐతే అతను చేసింది కూడా సింపుల్ మిడిల్ క్లాస్ కుర్రాడి పాత్రే కావడంతో దానికి సూటయ్యాడు. పవిష్ నటన సూపర్ అనలేం. అలా అని తీసిపడేసేలా లేదు. తనకు జోడీగా నటించిన అనిఖ సురేంద్రన్.. ఇంకా చిన్న పిల్లలానే తోస్తుంది. అందుకు ఆమె బాలనటిగా చేసిన పాత్రలు గుర్తుకు రావడం కూడా కారణం కావచ్చు. పాత్రకు అవసరమైన పరిణతి అనిఖలో కనిపించదు. కొన్ని సీన్ల వరకు బాగానే చేసినా.. ఓవరాల్ గా అనిఖ పెర్ఫామెన్స్ యావరేజ్ అనిపిస్తుంది. ప్రియ ప్రకాష్ వారియర్ క్యారెక్టర్ స్క్రీన్ టైం తక్కువే కానీ.. తన పెర్ఫామెన్స్ బాగుంది. ఇక సినిమాకు రియల్ హీరో మాత్రం మాథ్యూ థాసమే. ఈ కుర్రాడి పాత్ర.. తన నటన భలే ఫన్నీగా అనిపిస్తాయి. సినిమాలో నవ్వుల క్రెడిటంతా అతడిదే. రబియా ఖాతూన్.. రమ్య రంగనాథన్ తమ పాత్రలకు న్యాయం చేశారు. శరత్ కుమార్.. ఆడుగళం నరేన్.. శరణ్య.. వీళ్లంతా తమ పాత్రల పరిధిలో బాగానే నటించారు.

సాంకేతిక వర్గం: జి.వి.ప్రకాష్ కుమార్ సినిమాకు సరిపోయే మ్యూజిక్ ఇచ్చాడు. ప్రియాంక మోహన్ మీద తీసిన పాట అదిరిపోయింది. దాని చిత్రీకరణ కూడా బాగుంది. మిగతా పాటలు కూడా ఓకే అనిపిస్తాయి. నేపథ్య సంగీతం హుషారు పుట్టించేలా సాగింది. లియోన్ బ్రిట్టో కెమెరా పనితనం కూడా ఆకట్టుకుంటుంది. నిర్మాణ విలువలు సినిమాకు అవసరమైన స్థాయిలో.. బాగానే కుదిరాయి. ఇక ధనుష్.. రైటర్ కమ్ డైరెక్టర్ గా తనలోని మరో కోణాన్ని చూపించాడు. ఈసారి అతను యూత్ పల్స్ పట్టుకున్నాడు. ఒక మామూలు లవ్ స్టోరీనే తీసుకుని.. కామెడీ టచ్ తో బోర్ కొట్టించకుండా నడిపించేశాడు. నేటి తరం ప్రేమలు.. బ్రేకప్పుల గురించి బాగానే స్టడీ చేసి.. ఇప్పటి యూత్ కు నచ్చేలా సినిమా తీశాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM